# త్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 సంచిక:16 ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు శనివారం ఆగస్ట్ 29, 2026 పేజీలు:12 వెల:10రూ/-


### పడిపోయిన రూపాయి విలువ.

200 పాయింట్లతో దూసుకుపోతున్న సెన్సెక్స్



2 లో

### ఇందిరమ్మ ఇళ్లకు భారీ షాక్..



2 లో

రక్షాబంధన్ వేళ

## ప్రధాని మోదీ శుభాకాంక్షలు




న్యూఢిల్లీ : రక్షాబంధన్ పండుగ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడి శుక్రవారం దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర విశ్వాసానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ బంధం ఎప్పటికీ చెక్కుచెదరకుండా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, సౌభాగ్యం, విజయాలు నిండాలని కోరుకున్నారుమోడి సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో రక్షాబంధన్ సందర్భంగా తన సందేశాన్ని పంచుకు న్నారు. పవిత్రమైన ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శ్రేయస్సు, విజయాన్ని తీసుకురావాలని.. ప్రేమ, ఆప్యాయత, పరస్పర విశ్వాసంతో కూడిన

వివరాలు2లో..

# నేపాల్‌కు మరో ముప్పు..

ఇప్పటికే 469కి చేరిన మృతుల సంఖ్య

కలవరపెడుతున్న పరిణామాలు

అప్రమత్తమైన అధికారులు



ఖాట్మండు: మధ్య నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా మరణించినవారి సంఖ్య శుక్రవారం నాటికి 469కి చేరింది. విపత్తు తర్వాత మూడవ రోజు కూడా గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతుండగా, మరికొన్ని మృతదేహాలు లభ్యమయ్యాయి. హిమాలయ దేశంలోని ఎనిమిది జిల్లాల నుంచి మృతదేహాలను వెలికితీసినట్లు నేపాల్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, చిత్వాన్ నుండి 178, తూర్పు నవల్‌పరాసి నుండి 110, గోర్ఖా నుండి 44, నువాకోట్ నుండి 37, ధాడింగ్ జిల్లా నుండి 33 మృతదేహాలను వెలికితీశారుఈ వారం నేపాల్‌లో సంభవించిన భారీ ఆకస్మిక వరదల కారణంగా దాదాపు 1,500 మంది గల్లంతయ్యారు. అదే సమయంలో, నదీ ప్రవాహ దిశలో ఎగువ ప్రాంతాల్లో మరిన్ని భౌగోళిక ముప్పులు ఉన్నాయని చైనా అధికారులు హెచ్చరించారు. గల్లంతైన విదేశీయులలో భారతీయులే అత్యధిక సంఖ్యలో ఉన్నారు. నేపాల్

వివరాలు2లో..

## రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ..

రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన కొండా సురేఖ

రేవంత్ తో పాటు ఆయన అల్లుడు, మనవడికి రాఖీ కట్టిన సురేఖ

రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆశీస్సులు రేవంత్ కు ఉంటాయని వ్యాఖ్య



2 లో

### బీసీ, ఈబీసీ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

బీసీ విద్యార్థులు 250 మంది, ఈబీసీలు 100 మంది

సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు

ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తుల స్వీకరణ

డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులు తప్పనిసరి




2 లో

స్టాలిన్, డీఎంకె ఐటి విభాగానికి

## మద్రాస్ హైకోర్టు నోటీసులు



2 లో

లక్ష్యంగా భారత్..

# 2036 ఒలింపిక్స్

కేంద్రం కీలక కసరత్తు

2036 ఒలింపిక్స్ బిడ్డింగ్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమీక్ష

అహ్మదాబాద్ వేదికగా పలు అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు ప్లాన్

2030 కామన్వెల్త్, 2029 పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్‌పై కూడా చర్చ

భారత్‌ను గ్లోబల్ స్పోర్టింగ్ డెస్టినేషన్‌గా మార్చడమే లక్ష్యమన్న అమిత్ షా

సన్నాహకాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్న హోంమంత్రి



**ఢిల్లీ:**భారత్‌లో అంతర్జాతీయ క్రీడా సంబ రాలకు రంగం సిద్ధమవుతోంది. 2036 ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఆ దిశగా సన్నాహకాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న ఢిల్లీలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఒలింపిక్స్ బిడ్డింగ్ ప్రక్రియ పురోగతిని, క్రీడల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఆయన ఈ సంద ర్భంగా సమీక్షించారు.ఒలింపిక్స్‌తో పా టు గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. 2030 కామన్వెల్త్ గేమ్స్, 2029లో జరగనున్న పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్‌ను కూడా అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందిఈ సమావేశం అనంతరం అమిత్ షా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "అంత ర్జాతీ య క్రీడా ఈవెంట్లను నిర్వ హించడం ద్వారా భారత్‌ను గ్లోబల్ స్పోర్టింగ్ డెస్టి నేషన్‌గా నిలబెట్టడానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేంద్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, క్రీడా మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, గుజరాత్ ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. అహ్మదాబాద్‌లో క్రీడల నిర్వహ ణకు సంబంధించి జరుగుతున్న ముం దస్తు ఏర్పాట్లపై అధికారులు అమిత్ షాకు వివరించార ఇటీవల గ్లాస్గోలో 20 26 కామన్వెల్త్ గేమ్స్ ముగిసిన తర్వాత, తదుపరి ఆతిథ్య నగరంగా అహ్మదాబాద్ హర్ష సంఘ్వీ కామన్వెల్త్ గేమ్స్ పతాకాన్ని అందుకున్న విషయం విదితమే.

హట్టి గోల్డ్ మైన్స్

## సందర్శించిన భట్టి విక్రమార్క



2 లో

గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి

## నాగబాబు సారథ్యం

కేబినెట్ హోదాతో గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ

చైర్మన్ పదవి బాధ్యతల స్వీకరణ

కార్యక్రమంలో పాల్గొన్న నాగబాబు అర్ధాంగి పద్మజ



2 లో

## అమరావతిలో ఒలింపిక్స్ నిర్వహణే లక్ష్యమా?.



చంద్రబాబు అడుగులు

అమరావతి:నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచ క్రీడా పటంలో అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా చంద్రబాబు ప్రభుత్వం అడుగులు పడుతున్నాయి. అలా ఇలా కాదు.. 20236 విశ్వ క్రీడా వేదికగా అమరావతిని తీర్చి దిద్దేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. ఔను 2036 అంటే సరిగ్గా దశాబ్దం తరువాత జరగనున్న ఒలింపిక్ పోటీలకు అమరావతి వేదికగా ఉండాలన్న లక్ష్యం, సంకల్పంతో ఆయన వ్యూహాలు ప్రణాళికలు రచిస్తున్నారు. ప్రపంచంలోనే

వివరాలు2లో..

## పచ్చదనం కోసం కృషి చేయాలి.

నాగబాబుకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం

ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగబాబు

రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యమన్న పవన్



అమరావతి:ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కేబినెట్ హోదాతో బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నాగబాబుకు ఆయన సోదరుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పచ్చదనంతో కళకళలాడే ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలనే ఆశయంతో కూటమి ప్రభుత్వం ఈ ప్రత్యేక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసిందని, ప్రకృతిపై ఎంతో

వివరాలు2లో..

# పడిపోయిన రూపాయి విలువ.

ముంబై: విదేశీ సంస్థాగత పెట్టుబడుల ఉపసంహరణ, అంతర్జాతీయ ముడి చమురు సరఫరాలో కొనసాగుతున్న అంతరాయాల కారణంగా, శుక్రవారం ప్రారంభ ట్రేడింగ్‌లో అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ( 10 పైసలు తగ్గి 95.55కు చేరింది. అయితే, డాలర్ స్వల్పంగా బలహీనపడటం, ప్రపంచ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 90 డాలర్ల కంటే తక్కువ స్థాయికి పడిపోవడం వల్ల స్థానిక కరెన్సీలో తీవ్రమైన క్షీణత నివారించబడిందని ఫారెక్స్ వ్యాపారులు తెలిపారు. అధిక చమురు ధరలు కరెన్సీపై ఒత్తిడిని పెంచుతున్నందున, రూపాయికి మద్దతు ఇవ్వడానికి ఆర్‌బీఐ తన జోక్యాన్ని ముమ్మరం చేస్తోంది. పెరుగుతున్న బాహ్య ప్రమాదాల మధ్య అస్థిరతను నియంత్రించడానికి, స్థిరత్వాన్ని కాపాడుకోవడానికి కేంద్ర బ్యాంకు ఫారెక్స్ మార్కెట్‌లో తన ఉనికిని పెంచుకుంటోందిసెన్సెక్స్ 200 పాయింట్లు పెరిగింశుక్రవారం నాడు భారతీయ ఈక్విటీ సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. మార్కెట్ ప్రారంభంలో సెన్సెక్స్ 200 పాయింట్లు పెరగగా, నిఫ్టీ 50 పాయింట్ల లాభాన్ని నమోదు చేసింది. సెన్సెక్స్ 200 పాయింట్లు పెరిగిందిశుక్రవారం నాడు భారతీయ ఈక్విటీ సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. మార్కెట్ ప్రారంభంలో సెన్సెక్స్ 200 పాయింట్లు పెరగగా, నిఫ్టీ 50 పాయింట్ల లాభాన్ని నమోదు చేసింది.

# ఇందిరమ్మ ఇళ్లకు భారీ షాక్..

హైదరాబాద్: క్యూర్ పరిధిలోని కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్, రాజేంద్ర నగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్లలో ఫ్లాట్లకు లక్కీ డ్రా నిర్వహిస్తున్నారు. నాంపల్లి నియోజకవర్గంలోని లక్కీడ్రాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పాల్గొన్నారు. మొదటి దఫాలో 7,340 ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు ఆయా నియోజకవర్గాల్లో 4 రోజులపాటు లక్కీ డ్రా తీయనున్నారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 60 వేల దరఖాస్తులు రాగా, 19 వేల ఇళ్ల దరఖాస్తులను తిరస్కరించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఇళ్లు దక్కని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని హౌసింగ్ బోర్డు వీసీ గౌతమ్ ప్రకటించారులు తెలిపారు. అధిక చమురు ధరలు కరెన్సీపై ఒత్తిడిని పెంచుతున్నందున, రూపాయికి మద్దతు ఇవ్వడానికి ఆర్‌బీఐ తన జోక్యాన్ని ముమ్మరం చేస్తోంది. పెరుగుతున్న బాహ్య ప్రమాదాల మధ్య అస్థిరతను నియంత్రించడానికి, స్థిరత్వాన్ని కాపాడుకోవడానికి కేంద్ర బ్యాంకు ఫారెక్స్ మార్కెట్‌లో తన ఉనికిని పెంచుకుంటోంది.

### స్టాలిన్, డిఎంకె ఐటి విభాగానికి

# మద్రాస్ హైకోర్టు నోటీసులు

చెన్నై : డిఎంకె అధ్యక్ష?్నడు ఎం.కె.స్టాలిన్, పార్టీ ఐటి సంస్థకు మద్రాస్ హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 15 నాటికి నోటీసుపై సమాధానమివ్వాలని జస్టిస్ కె.గోవిందరాజన్ తిలకవడి ఆదేశించారు. మాదకద్రవ్యాల కేసులో నిందితుడైన జాన్ బ్రిట్టో తనకు బంధువు అంటూ ఎక్స్‌లో చేసిన పోస్టుకు సంబంధించి, కోటిరూపాయల నష్టపరిహారం కోరుతూ తమిళనాడు ప్రజా పనులు, క్రీడాభివృద్ధి శాఖ మంత్రి అధవ్ అర్జున్ సివిల్ దావా దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ పోస్టు ప్రాథమికంగా అసత్యమని, పరువునష్టం కలిగించేదని మంత్రి తరపు న్యాయవాది ఎ.పి.సూర్యప్రకాశం వాదించారు. డిఎంకె ఐటి విభాగం తమ అధికారిక ఖాతాలో జూన్ 8న ఎక్స్‌లో ఈ పోస్ట్ చేసినట్లు ఆరోపించారు. ఆ సోషల్ మీడియా పోస్ట్ పార్టీ కార్యకర్త చర్య కాదని, రాజకీయ పార్టీ వ్యవహారాలపై పూర్తి నియంత్రణ కలిగిన మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ ఆదేశాల మేరకే పోస్ట్ చేశారని పిటిషన్ పేర్కొంది. భవిష్యత్తులో ఇటువంటి పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలను పోస్ట్ చేయకుండా స్టాలిన్, డిఎంకె ఐటి విభాగాన్ని నిరోధించే శాశ్వత నిషేధాజ్ఞను జారీ చేయాలని మంత్రి కోర్టును కోరారు.

## రక్షాబంధన్ వేళ ప్రధాని మోదీ శుభాకాంక్షలు

మొదటి పేజి తరువాయి

సూచించారు. మహిళల గౌరవం, భద్రత, సాధికారత పట్ల ప్రతి ఒక్కరూ మరింత బాధ్యతతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.బంధం ఎప్పటికీ విడిపోకుండా ఉండాలని ఆకాంక్షిం చారుమహిళల గౌరవం, భద్రతపై రాజ్‌నాథ్ సందేశం ....కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా రక్షాబంధన్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మ ధ్య ఉన్న విడదీయలేని ప్రేమ, పరస్పర విశ్వాసం, ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం, విలువలను రక్షాబం ధన్ చాటిచెబుతుందని పేర్కొన్నారు. అదే సమయంలో మహిళల గౌరవం, భద్రత, ఆత్మగౌరవం, సాధికారత విషయం లో సమాజం మరింత అప్రమత్తంగా, సున్ని తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాజ్‌నాథ్ సింగ్

## బీసీ, ఈబీసీ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి' పథకం కింద దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ విడతలో 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుంది.మొత్తం 350 మందిలో 250 మంది బీసీ విద్యార్థులు ఉంటారు. మరో 100 మంది ఈబీసీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి. విదేశీ విశ్వవిద్యాలయాల్లో నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసించాలనుకునే పేద, మధ్యతరగతి బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనుందివిదేశాల్లో చదువుకోవాలనే విద్యార్థుల కలలను సాకారం చేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అర్హత ఉన్న విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# నేపాల్‌కు మరో ముప్పు..

మొదటి పేజి తరువాయి

నూతన పర్యాటక మండలి గణాంకాల ప్రకారం, భారత్‌కు చెందిన 178 మంది గల్లంతైనట్లు తేలింది. మరో 11 మందిని రక్షించారు. గల్లంతైన వారిలో చాలామంది విదేశీ పర్యాటకులు ఉన్నారు. వీరిలో హిమాలయ దేశంలోని ట్రెక్కింగ్ యాత్రికులు, అలాగే టిబెట్‌లోని పవిత్రమైన, మంచుతో కప్పబడిన కైలాస పర్వతానికి వెళ్లే అనేకమంది హిందూ యాత్రికులు కూడా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారునేపాల్‌కు పొంచి ఉన్న మరో ముప్పు.. చైనా విపత్తు హెచ్చరిక జాబుధవారం కొండచరియలు విరిగిపడటం వల్ల రెండు నదుల సంగమం వద్ద ఏర్పడిన అడ్డుకట్ట సరస్సు తెగిపోయి, దిగువ ప్రాంతాలు ముంపునకు గురయ్యే అధిక ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, టిబెట్-నేపాల్ సరిహద్దు వద్ద బీజింగ్ 'లెవెల్-4' హెచ్చరిక జారీ చేసింది. చైనా జల వనరుల మంత్రిత్వ శాఖ టిబెట్ స్వయంప్రతిపత్తి ప్రాంతంలో అత్యవసర హెచ్చరికను జారీ చేసింది. చోచెన్ ఖోలా, పురేపు సాంగ్‌పో నదుల సంగమ ప్రాంతం సమీపంలో ఏర్పడిన ఒక 'బారియర్ లేక్' వల్ల ముప్పు పొంచి ఉందని ఈ హెచ్చరికలో పేర్కొంది. టిబెట్‌లో



ఉద్భవించే ఈ నదులు, భోటే కోషి నదీ వ్యవస్థలో భాగంగా నేపాల్‌లోకి ప్రవహిస్తాయి. గురువారం ఉదయానికి ఆ సరస్సులో సుమారు 20 లక్షల ఘనపు మీటర్ల నీరు చేరిందని, ఆ ప్రాంతంలో వర్షాలు కొనసాగుతుండటంతో నీటి చేరిక సుమారు 30 లక్షల ఘనపు మీటర్లకు చేరి ఆనకట్ట తెగిపోయే ప్రమాదం ఉందని బీజింగ్ పేర్కొన్నట్లు ప్రభుత్వ ఆధ్వర్యంలోని 'షిన్హువా' వార్తా సంస్థ తెలిపింది.

# రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ..

హైదరాబాద్: రక్షా బంధన్ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, సీతక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ.. సీఎం నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. సీఎంతో భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లి పోయారు.సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన తర్వాత.. ఆమె నివాసంలో కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. "సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఆయనకు ఇవ్వాలని దేవుడిని కోరుకున్నా. ఆడబిడ్డల ఆశీర్వాదాలు సీఎంకు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నా" అని తెలిపారఏం జరిగిందంటేఇటీవల.. ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రిపై చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారంలో పీసీసీ క్రమశిక్షణా కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలిని అవుతానని సమాధానం ఇచ్చారు. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతోనే పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీఎం నివాసానికి కొండా సురేఖ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది.

# అమరావతిలో ఒలింపిక్స్ నిర్వహణే లక్ష్యమా?.

మొదటి పేజి తరువాయి

ప్రతిష్టాత్మకమైన ఒలింపిక్స్ ను నిర్వహించేందుకు భారత్ ఆతిథ్య హక్కుల కోసం పోటీ పడుతున్న తరుణంలో.. దేశంలో జరిగే ఈ పోటీలలో అమరావతి ప్రధాన పాత్ర పోషించేలా రంగం సిద్ధం చేయాలని చంద్రబాబు ఇప్పటికే అధికారులకు విస్పష్ట ఆదేశాలు జారీ చేశారు.భారత్‌కు 2036 ఒలింపిక్స్ ఆతిథ్య అవకాశాలు వస్తే.. అందులోని వివిధ రకాల క్రీడా పోటీలను అమరావతిలోనే నిర్వహించేలా మౌలిక సదుపాయాలు కల్పన, స్టేడియంల నిర్మాణం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అమరావతిలో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో క్రీడా మైదానాలు, కాంప్లెక్సులు, అత్యాధునిక అథ్లెటిక్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఏపీ రెడీ అవుతోంది. ఈ మేరకు అధికారులకు విస్పష్ట ఆదేశాలు కూడా జారీ అయ్యాయిఅంతర్జాతీయ ప్రమాణాలకు తగినట్లుగా క్రీడా మౌలిక వసతులను నిర్మించడం వల్ల కేవలం ఒలింపిక్స్ మాత్రమే కాకుండా ఇతర అంతర్జాతీయ టోర్నమెంట్లకు కూడా అమరావతి వేదిక అయ్యే అవకాశలు ఉంటాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కాగా, క్రీడాకారులకు అవసరమైన శిక్షణ కేంద్రాలు, గ్రేటర్ కనెక్టివిటీ, వసతి సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను అనుసంధానిస్తూ బ్లూప్రింట్ సిద్ధం అవుతోంది.


# పచ్చదనం కోసం కృషి చేయాలి.

మొదటి పేజి తరువాయి

ప్రేమ ఉన్న నాగబాబు ఈ బృహత్తర బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని ఏకంగా 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ భారీ ప్రాజెక్టును నాగబాబు ముందుకు తీసుకెళతారని పవన్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ఒక ప్రజా ఉద్యమంగా మలిచే బాధ్యతలో ఆయన పూర్తి విజయం సాధించాలని ఆకాంక్షించారుమరోవైపు, నాగబాబుకు కేబినెట్ హోదా కల్పిస్తూ ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, అందుకు మద్దతు తెలిపిన కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులకు పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# హట్టి గోల్డ్ మైన్స్ సందర్శించిన భట్టి విక్రమార్క

ఖమ్మం, : రక్షాబంధన్ పండగ రోజున తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కర్ణాటక రాష్ట్రం, రాయచూర్ జిల్లాలోని 'హట్టి గోల్డ్ మైన్'ను సందర్శించారు. దేశంలోనే ఏకైక ప్రభుత్వ రంగానికి చెందిన ఈ బంగారం ఉత్పత్తి సంస్థలోని ప్రొడక్షన్ యూనిట్, బంగారం శుద్ధి కేంద్రం, ఎలక్ట్రో విన్నింగ్ కేంద్రాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ?ఈ సందర్భంగా మైన్స్ అధికారులు బంగారం తయారీ విధానాన్ని భట్టి విక్రమార్కకి వివరంగా తెలియజేశారు. హట్టి గోల్డ్ మైన్స్ ప్రాజెక్ట్ ద్వారా ప్రతిరోజు సగటున 2 నుంచి 4 కిలోల బంగారం తయారవుతుందని అధికారులు వివరించారు. ?సింగరేణి సంస్థ వేలంలో దక్కించుకున్న 'దేవదుర్గ బంగారం-రాగి ఖనిజ అన్వేషణ బ్లాక్' కూడా ఈ హట్టి గోల్డ్ మైన్స్ సమీపంలోనే ఉండటం



గమనార్హం. సందర్శనలో భాగంగా భట్టి విక్రమార్క భూగర్భ గనితో పాటు ఓపెన్ కాస్ట్ గనిని కూడా పరిశీలించారు. ?ఉప ముఖ్యమంత్రి వెంట సింగరేణి సిఎండి బుద్ధ ప్రకాష్ జ్యోతి, ప్లానింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జిఎమ్ పంకజ్ కులశ్రేష్టలతో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

# గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీకి నాగబాబు సారథ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా ప్రముఖ నటుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు బాధ్యతలను స్వీకరించారు. మంగళగిరిలోని అరణ్యభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తన భార్య పద్మజతో కలిసి పాల్గొన్న ఆయన... వేదపండితుల మంత్రోచ్ఛారణలు, ప్రత్యేక పూజల నడుమ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారురాష్ట్ర పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న 'ఏపీ గ్రీన్' ప్రాజెక్టును ముందుకు నడిపేందుకు నాగబాబుకు ఈ కీలక బాధ్యతలను అప్పగించారు. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, పచ్చదనం శాతాన్ని ఏకంగా 50 శాతానికి పెంచాలనే భారీ లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను వేగవంతం చేసేందుకు గాను నాగబాబుకు కేబినెట్ హోదా హోదాతో కూడిన బాధ్యతలను అప్పగించింది.బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగబాబును పలువురు ఐఏఎస్ అధికారులు, అటవీ శాఖ సీనియర్ అధికారులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పీసీసీఎఫ్ చలపతిరావు, ప్రభుత్వ సలహాదారులు, ప్రముఖులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన నాగబాబు



అమరావతి:జనసేన ఎమ్మెల్సీ, మెగా బ్రదర్ కొణిదెల నాగబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా శు క్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఆయన సతీసమేతంగా ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయానికి వెళ్లి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా నాగబాబు దంపతులను సీఎం చంద్రబాబు సత్కరించి, నూతన బాధ్యతలకు గాను శు భాకాంక్షలు తెలిపారఅంతకుముందు, మంగళగిరిలోని అరణ్య భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగబాబు ఏపీ గ్రీన్ సొసైటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆయన తన అర్ధాంగి పద్మజతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి పదవిని అలంకరించారు. ఈ పదవికి ప్రభుత్వం ఆయనకు క్యాబినెట్ హోదా కల్పించింది2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 50 శాతం అడవులు, చెట్లను పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏపీ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా నాగబాబుకు ఈ కీలక బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు స్వీకరించిన నాగబాబుకు పీసీసీఎఫ్ పి.వి. చలపతి రావు, అదనపు పీసీసీఎఫ్ రాహుల్ పాండే సహా పలువురు అటవీ శాఖ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రాఖీ పండుగకు టీజీఎస్ఆర్టీసీ ఛార్జీల బాదుడు



హైదరాబాద్:రాఖీ పౌర్ణమి వేళ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినప్పటికీ, టికెట్ ధరలను భారీగా పెంచడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. పండుగ పూట తమ స్వగ్రామాలకు వెళ్లే సామాన్య ప్రయాణికులకు ఈ అదనపు ఛార్జీల బాదుడు భారంగా మారిందిరాఖీ పండుగను పురస్కరించుకుని ఆగస్టు 27 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5,000 ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. అయితే, ఈ బస్సుల్లో సాధారణ ఛార్జీల కంటే 50 శాతం అదనంగా వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు, మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) నుంచి జడ్చర్లకు సాధారణ ఛార్జీ రూ. 150 ఉండగా, ప్రత్యేక బస్సుల్లో దానిని రూ. 190కి పెంచారు. అదేవిధంగా, కరీంనగర్‌కు వెళ్లే సూపర్ డీలక్స్ బస్సులో సాధారణ టికెట్ ధర రూ. 300 ఉండగా, ప్రస్తుతం రూ. 400 వసూలు చేస్తున్నారుఛార్జీల పెంపుపై ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్సు ఎక్కిన తర్వాత తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ధరల పెంపుపై ముందే ప్రకటన విడుదల చేస్తే బాగుండేదని పలువురు ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. ఈ అంశంపై టీజీఎస్ఆర్టీసీ పీఆర్‌వో ప్రసన్న స్పందిస్తూ వివరణ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో 1981లో వెలువడిన ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) ప్రకారం, పండుగ సమయాల్లో నడిపే ప్రత్యేక బస్సుల్లో సాధారణ ధర కంటే 1.5 రెట్లు అధికంగా వసూలు చేసే వెసులుబాటు సంస్థకు ఉందని ఆమె స్పష్టం చేశారు.

## మద్యంలో పామును ఎందుకు వేస్తారు? ఈ వింత డ్రింక్ వెనుక కథేంటి?

**ఢిల్లీ:**బాటిల్ చూస్తే మద్యం అనిపిస్తుంది. కానీ లోపల చూస్తే మాత్రం షాకవ్వాల్సిందే. ఓ గాజు సీసాలో మొత్తం పాము చుట్టుకుని ఉంటుంది. దానిలోనే మద్యం ఉంటుంది. ఇదే 'స్నేక్ వైన్'. దక్షిణాసియా దేశాల్లో ప్రసిద్ధి చెందిన ఈ సంప్రదాయ పానీయానికి రెండు వేల ఏళ్లకు పైగా చరిత్ర ఉంది.పామును సీసాలోనే ఉంచి.స్నేక్ వైన్ తయారీలో సాధారణంగా మొత్తం పామును అధిక ఆల్కహాల్ ఉన్న బియ్యం లేదా ఇతర ధాన్యాలతో తయారు చేసిన మద్యంలో ఉంచుతారు. కొన్ని చోట్ల తేళ్లు, జిన్సెంగ్, స్థానిక మూలికలను కూడా కలుపుతారు. ఈ మిశ్రమా న్ని కొన్ని నెలల పాటు అలాగే ఉంచుతారు. మద్యంలో ఉండే ఇథనాల్ పాము విషంలోని ప్రమాదకర ప్రొటీన్లను విచ్ఛిన్నం చేస్తుందని నమ్ముతారు. మరో పద్ధతిలో పామును కోసి దాని రక్తాన్ని నేరుగా మద్యంలో కలిపి తాగుతారు.చైనా నుంచి మొద లైన సంప్రదాయస్నేక్ వైన్ చైనాలోని వెస్టర్న్ జౌ రాజవంశం కాలం నుంచే ఉన్నట్లు చెబుతారు. రెండు వేల ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న ఈ పానీయం తొలినాళ్లలో రాజ కుటుంబాల ఆరోగ్య పానీయంగా ఉపయోగించారని సమాచారం. ప్రస్తుతం వియత్నాం, లావోస్, థాయ్‌లాండ్, దక్షిణ చైనాలో ఇది కనిపిస్తుందిఔషధ పానీయమనే నమ్మకసంప్రదాయ చైనీస్ వైద్యంలో పాముకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. శరీరంలో వేడి పెంచి, 'తేమ'ను తొలగిస్తుందని నమ్ముతారు. కీళ్ల బిగుతు, ఆర్థరైటిస్ నొప్పి, రక్త ప్రసరణ, దీర్ఘకాలిక అలసటకు ఇది ఉపయోగపడుతుందని జానపద విశ్వాసాలు ఉన్నాయి.

## గుంటూరులో ఎల్ నినో ప్రభావంపై సమన్వయ సమీక్షా సమావేశం








ట్రై నెట్ న్యూస్၊ 28,ఆగస్టు 2026

గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎల్ నినో ప్రభావం దృష్ట్యా, ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజలకు సురక్షితమైన తాగునీటి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఇరిగేషన్ మరియు గ్రామీణ నీటి సరఫరా (=బొ) శాఖల అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశాన్ని గౌరవ ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు గారు నిర్వహించారు.
ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సాగునీటి వనరులు, గ్రామ చెరువులు, కాలువల పరిస్థితి, నీటి సరఫరా, పెండింగ్‌లో ఉన్న పనులు, తాగునీటి సమస్యలు, గ్రామాల్లో నీటి లభ్యత తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తకుండా ఇరు శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని నీటి వనరుల అధికారులను కోరారు.

## అమరావతిలో మరో విడత ల్యాండ్ పూలింగ్‌కు సీఆర్డీఏ నోటిఫికేషన్

ట్రై నెట్ న్యూస్၊ 28,ఆగస్టు 2026



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నగర నిర్మాణంలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు అధికారులు మరో కీలక అడుగు ముందుక్కుశారు. ఇందులో భాగంగా అమరావతిలో మరో విడత భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్) ప్రక్రియ నిమిత్తం సీఆర్డీఏ (CRDA) అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది.
తాడికొండ మండలం మొతడక గ్రామంలో భూసమీకరణ:
రాజధాని ప్రాంతంలో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా, తాడికొండ మండలం మొతడక గ్రామంలో ప్రణాళికాబద్ధంగా ఇన్నర్ రింగ్ రోడ్ (IRR) మరియు అత్యాధునిక రైల్వే లైన్ నిర్మాణాలను చేపట్టనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల మార్గాల కోసం అవసరమైన భూములను సమీకరించేందుకు ఈ నోటిఫికేషన్‌ను ప్రాతిపదికగా తీసుకున్నారు.
**సమీకరించనున్న భూముల వివరాలు:**
మొతడక గ్రామంలో మొత్తంగా 2,344.12 ఎకరాల భూమిని భూసమీకరణ కింద సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో ప్రధానంగా 1,654.259 ఎకరాలు ప్రైవేట్ పట్టా భూములు కాగా, మిగిలిన భూమిని ప్రభుత్వ భూములుగా సీఆర్డీఏ అధికారులు స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో రవాణా కనెక్టివిటీని వేగవంతం చేయడానికి ఈ భూసమీకరణ ప్రక్రియ అత్యంత కీలకమని భావిస్తున్నారు.

## కోదండరామస్వామి దేవస్థానంలో వైభవంగా శ్రావణ పౌర్ణమి పూజలు



ట్రై నెట్ న్యూస్၊ 28,ఆగస్టు 2026

చారిత్రక ప్రాధాన్యత కలిగిన రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం, తుళ్లూరు గ్రామంలో వెలసి ఉన్న పవిత్ర శ్రీ ఆండాళ్ లక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రావణ మాస పౌర్ణమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో, నేత్రపర్వంగా నిర్వహించారు. శ్రావణ మాస చివరి అంచున వచ్చే ఈ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
లోక కల్యాణార్థం సామూహిక కుంకుమార్చన:
సకల జనులకు, ముఖ్యంగా మహిళా లోకానికి ఆ అమ్మవారి దివ్య ఆశీస్సులు పరిపూర్ణంగా లభించాలని ఆకాంక్షిస్తూ ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం విశిష్టతను ఆలయ ప్రధాన అర్చక స్వామి డిట్టకవి రాజగోపాలాచార్యులు వివరిస్తూ, శ్రావణ పౌర్ణమి రోజున అమ్మవారిని అర్చించడం వల్ల కుటుంబంలోసిరిసంపదలు,సుఖసంతోషాలువెల్లివిరుస్తాయని తెలిపారు. లక్ష్మీ సహస్రనామ అర్చన మరియు రక్షాబంధన విశేష పూజలు:ఈ పవిత్ర పర్వదినం వేళ అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన లక్ష్మీ సహస్రనామ అర్చనను వేద మంత్రోచ్చారణల మధ్య అంకితం చేశారు. అలాగే, పవిత్ర రాఖీ పౌర్ణమి వేడుకల విశిష్టతను చాటుతూ ప్రత్యేకంగా రక్షాబంధన పూజా కార్యక్రమాలను జరిపించారు. లోక రక్షకురాలైన ఆ తల్లి చల్లని చూపు భక్తులపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఆయురారోగ్యాలు వర్ధిల్లేలా దీవించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాలుపంచుకున్న భక్తులందరికీ అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి, కృపాకటాక్షాలు ప్రాప్తించేలా తీర్చిదిద్దారు.

## చిలకలూరిపేట ప్రమాద బాధితులకు న్యాయం చేయాలని జాతీయ రహదారిపై బైఠాయించి భారీ ఆందోళన!





ట్రై నెట్ న్యూస్၊ 28,ఆగస్టు 2026

పూర్తి వార్తా వివరాలు:
పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని రద్దీగా ఉండే ఎన్ఆర్‌టీ సెంటర్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు సత్వరమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు, బంధువులు, వివిధ దళిత సంఘాల నాయకులు మరియు వేలాది గ్రామస్తులు పెద్దఎత్తున రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. నిన్న సాయంత్రం నాలుగున్నర గంటల నుంచి మొదలైన ఈ ఆందోళన రాత్రి గడిచినా నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంది. బాధితులకు అండగా నిలుస్తూ దళిత సంఘాలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో కదలి వచ్చి నిరసనలో భాగస్వామ్యమయ్యారు.
ఈ ఆందోళన కారణంగా అత్యంత కీలకమైన చెన్నై – కోల్‌కతా జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. దాదాపు 12 గంటలకు పైగా జాతీయ రహదారిపై బైఠాయింపు ఆందోళన కొనసాగిస్తుండటంతో ఇరువైపులా భారీ వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.
మృతుల కుటుంబాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆపేది లేదని ఆందోళనకారులు తేల్చిచెబుతున్నారు. ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తమను పట్టించుకోలేదని, వెంటనే ప్రజాప్రతినిధులు స్పందించి బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

## స్థానిక ఎన్నికలు... వారసుల రాజకీయ ప్రవేశానికి నేతల పావులు

ట్రై నెట్ న్యూస్၊ 28,ఆగస్టు 2026




ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు మరియు సన్నాహాలు వేగవంతం చేస్తోంది.
రాబోయే నెలలోనే ఇందుకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియను అధికారికంగా ప్రారంభించి, అక్టోబర్‌లో కొత్త ఓటర్ల తుది జాబితా విడుదలయ్యే లోపే పోలింగ్ ప్రక్రియను పూర్తిగా ముగించాలని ప్రభుత్వం గట్టి పట్టుదలతో యోచిస్తోంది.
ఈ పరిణామాల నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, మరియు జెడ్పీ చైర్మన్ పదవులను కైవసం చేసుకోవడానికి అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు ప్రముఖ నేతలు తమ వారసులను రాజకీయాల్లోకి తీసుకువచ్చి బరిలో నిలపాలని తీవ్రంగా మంతనాలు జరుపుతున్నారు.
గతంలో జరిగిన సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో కొంతమంది సీనియర్‌నాయకులకు కుటుంబపరంగా లేదా వారసులుగా పోటీ చేయడానికి తగిన అవకాశాలు దక్కగా, మరికొందరు ఆ అవకాశాన్ని కోల్పోయారు.
దీంతో ఆ అసంతృప్తిని మరియు మిగిలిన ఆశావహుల కోరికలను దృష్టిలో ఉంచుకుని, రాబోయే స్థానిక ఎన్నికలను తమ రాజకీయ వారసుల ప్రవేశానికి మరియు భవిష్యత్తు అడుగులకు చక్కటి వేదికగా మలచుకోవడానికి రాజకీయ నేతలు తెరవెనుక పావులు కదుపుతున్నారు.

## కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి దివ్య చరిత్ర -- ప్రత్యేక కథనం

ట్రై నెట్ న్యూస్၊ 28,ఆగస్టు 2026






కొండకావూర్ కొండ: పల్నాడు ప్రాంతంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామి చరిత్రకు సంబంధించి భక్తుల మధ్య ప్రచారంలో ఉన్న పౌరాణిక గాథ ఇక్కడ విశేష ప్రాముఖ్యత సంతరించుకుంది.
సతీదేవి త్యాగం – బాలవతార దక్షిణామూర్తిగా ఆగమనంపూర్వం సతీదేవి అగ్నికి ఆహుతైన తర్వాత ఆ పరమశివుడు ఆ విరహాన్ని తట్టుకోలేకపోయాడు. ఆ బాధను దిగమింగుతూ బాలవతారంలో వేద దక్షిణామూర్తి రూపంలో కోటప్పకొండకు వచ్చి కఠినమైన తపస్సు ఆచరించాడు. ఆ సమయంలో బ్రహ్మ, విష్ణువులు తదితర దేవతలు అక్కడికి చేరుకోగా, స్వామివారు వారిని చూసి "ఇక్కడికి రండి, మీకు మోక్షం ప్రసాదిస్తాను" అని అనుగ్రహించారని పురాణ గాథ చెబుతోంది.
**విష్ణు శిఖరం ప్రత్యేకత - మోక్ష ప్రాప్తి**
ఇదే ప్రాంతంలో ఆయన కొడితే ఏర్పడిన విష్ణు శిఖరం కూడా పక్కనే వెలిసి ఉంది. ఈ దివ్య క్షేత్రంలో విష్ణువుకు సైతం స్వామివారు మోక్షం ప్రసాదించినట్లు పురాణ విశేషాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ విష్ణు శిఖరానికి ఉన్న పవిత్రత ఈ కొండ విశిష్టతను మరింత పెంచుతుంది.
గొల్లభామ ఆనందవల్లి భక్తి ప్రపత్తులు
కొండకావూర్ కొండ ప్రాంతానికి చెందిన గొల్లభామ ఆనందవల్లి ప్రతిరోజూ పరమశివుడికి పాలు, పెరుగు తీసుకువెళ్లి భక్తితో సమర్పించేది. సోమవారం పూట స్వామివారికి పాలు అందజేసే క్రమంలో ఒకరోజు జరిగిన అద్భుత ఘట్టం ఈ క్షేత్ర మహత్యాన్ని మరింత ఇనుమడింపజేసింది.
బాలకోటేశ్వరుని అవతారం – వృత్తాంతం
స్వామివారి మాయా ప్రభావంతో ఆనందవల్లి గర్భవతి కావడంతో, పాలు మోసుకెళ్లే సమయంలో ఆమె ఇబ్బంది పడటం, కింద నుంచికాగులుమోయడంలోకష్టాలుఎదురయ్యాయి. ఆ సమయంలో ఏర్పడిన పరిస్థితుల నేపథ్యంలో స్వామివారు బాలకోటేశ్వరుడిగా ఆ కొండపై వెలిశారు.
**శిలారూపాలుగా మారిన వైనం**
కొండపై నుంచి కిందకు వస్తున్న సమయంలో స్వామివారు ఆనందవల్లితో, "నేను నీ వెనుక వస్తాను, ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తిరిగి చూడవద్దు" అని చెప్పారు. అయితే ఆమె కుతూహలంతో వెనక్కి తిరిగి చూడటంతో, ఆ ధన్యత సమయంలో ఆమె అక్కడే శిలగా మారిపోయింది. అదేవిధంగా స్వామివారు కూడా అక్కడ శిలారూపంలో వెలిశారని భక్తులు గట్టిగా విశ్వసిస్తారు. ఇదే ఇక్కడ వెలసిన బ్రహ్మ చక్రం మరియు స్వామివారి దివ్య లీలగా ప్రసిద్ధి చెందింది.

## ఇ-పంటలో నమోదైతేనే పంట బీమా, ఇతర ప్రభుత్వ పథకాలు!

ట్రై నెట్ న్యూస్၊ 28,ఆగస్టు 2026



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని రైతాంగానికి అత్యంత కీలకమైన సూచనలు మరియు మార్గదర్శకాలను జారీ చేసింది. ఇకపై రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటల బీమా ప్రయోజనాలు పొందాలంటే తప్పనిసరిగా 'ఇ-పంట' నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని స్పష్టం చేసింది.కౌలు రైతుల పరిస్థితి మరియు వారి ఇబ్బందులు:సొంత పొలం ఉన్న రైతుల సంగతి ఇలా ఉంటే, భూమిని లీజుకు తీసుకుని సాగు చేస్తున్న కౌలు రైతుల పరిస్థితి మాత్రం ఆందోళనకరంగా మారుతోంది. చాలా మంది కౌలు రైతులు భూయజమానులతో మౌఖిక ఒప్పందాలు చేసుకుని సాగు చేస్తుంటారు. అయితే, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇ-పంట నమోదు చేయాలన్నా, బీమా లేదా ఇతర రాయితీలు పొందాలన్నా భూయజమాని అనుమతి లేదా సాగు ధ్రువీకరణ పత్రం ఉండటం తప్పనిసరి అవుతోంది. దీనివల్ల నిజంగా సాగు చేస్తున్న కౌలు రైతులకు ప్రభుత్వ సహాయం అందడంలో తీవ్రమైన జాప్యం జరుగుతోంది.
కౌలు రైతుల పేరు మీద నమోదు ఎలా? ప్రభుత్వ సహాయం అందే మార్గం:
కౌలు రైతులు ప్రభుత్వ పథకాలు మరియు పంట బీమా పొందాలంటే ముందుగా ప్రభుత్వం నుండి 'సాగుదారు గుర్తింపు కార్డు' (సీసీఆర్సీ - జజ=జ) పొందాలి.
ఈ కార్డు ఉంటేనే కౌలు రైతుల పేరిట ఇ-పంట నమోదు చేయడం సాధ్యపడుతుంది.
భూయజమానులు ముందుకు రాకపోయినా, ఈ గుర్తింపు కార్డు ఉంటే అధికారుల ద్వారా విచారణ జరిపించి కౌలు రైతుల పేరిట నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది.
దీనివల్ల పెట్టుబడి సాయం, పంట నష్టపరిహారం మరియు బీమా క్లెయిమ్‌లు నేరుగా నిజమైన సాగుదారుడైన కౌలు రైతు ఖాతాకే చెందేందుకు ప్రభుత్వం తగిన వెసులుబాటు కల్పించాలి.
**నిబంధనలు మరియు క్లెయిమ్‌ల పరిశీలన:**
రైతులు తమ పొలంలో సాగు చేసిన పంటకు, ఇ-పంటలో నమోదైన పంట వివరాలకు మధ్య ఎలాంటి తేడాలు లేకుండా ఉండాలని ప్రభుత్వం తేల్చిచెప్పింది. ఒకవేళ పొలంలో వేసిన పంట వేరుగా ఉండి, ఇ-పంటలో వేరుగా నమోదు అయితే.. బీమా సంస్థల నిబంధనల ప్రకారం (ప్రీమియం చెల్లించినప్పటికీ నష్టపరిహార క్లెయిమ్‌లను తిరస్కరించే అవకాశం ఉందని హెచ్చరించింది.
ఈ-కేవైసీ తప్పనిసరి:
ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయం, వివిధ రాయితీ పథకాలు మరియు ఇతర ప్రయోజనాలు నిరంతరాయంగా పొందాలంటే రైతులు ఇ-పంటలో తక్షణమే ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవడం అత్యవసరమని అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ కోసం రైతులు స్వయంగా సాగుదారుల సహాయ యాప్‌ను ఉపయోగించుకోవచ్చు లేదా సమీపంలోని రైతు సేవా కేంద్రాల (రైతు భరోసా కేంద్రాలు) ద్వారా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రక్షాబంధన్ తో విదేశాల నుంచి ప్రేమానురాగాలు.. సుదూర తీరాల నుంచి విచ్చేసిన "రాఖీ రక్ష బంధం"

ట్రై నెట్ న్యూస్၊ 28,ఆగస్టు 2026





శ్రావణ పౌర్ణమి సందర్భంగా జరుపుకునే రాఖీ పండుగను పురస్కరించుకుని జగిత్యాల జిల్లాకు చెందిన పలువురు సోదర, సోదరీమణులు సుదూర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ తమ ఆత్మీయ అనుబంధాన్ని చాటుకున్నారు. దూర దేశాల్లో నివసిస్తున్న తమ తోబుట్టువులకు కొద్ది రోజుల ముందుగానే కొరియర్ ద్వారా ప్రేమతో రాఖీలను పంపించారు.కాలం, దూరం ఎంత ఉన్నా అన్నాచెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమానుబంధానికి ఏదీ అడ్డుకాదని ఈ రాఖీ బంధాలు మరోసారి నిరూపించాయి. విదేశాల నుంచి వచ్చిన రాఖీలను సోదరులు ఎంతో సంతోషంగా తమ చేతులకు కట్టుకున్నారు. అలాగే విదేశాల్లో ఉన్న సోదరులకు జగిత్యాల జిల్లా నుంచి సోదరీమణులు రాఖీలు పంపి తమ ప్రేమను, శుభాకాంక్షలను తెలియజేశారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చిన నేటి రోజుల్లో రాఖీ కట్టుకున్న అనంతరం వీడియో కాల్స్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఒకరినొకరు ముఖాముఖిగా చూసుకుంటూ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. భౌతికంగా దూరంగా ఉన్నప్పటికీ తమ తోబుట్టువుల ప్రేమ, ఆప్యాయతలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ తమతోనే ఉంటాయని వారు ఆనందం వ్యక్తం చేశారు. విదేశాల్లో ఉన్నా, వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నా రాఖీ పండుగ తమ మధ్య ఉన్న బంధాన్ని మరింత బలోపేతం చేసిందని, ప్రేమకు దూరం అడ్డుకాదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. రాఖీ కేవలం ఒక దారం కాదని, జీవితాంతం కొనసాగించే ఆత్మీయ బంధానికి ప్రతీక అని తెలిపారు.
ఈ ఆత్మీయ రాఖీ వేడుకల్లో జగిత్యాల జిల్లాకు చెందిన మిత్రులు పెనుకుల అశోక్, పోతూ నరేష్, పెనుకుల మల్లేష్, కుడిదేల నవీన్, నాగరాజు, శంకర్, పెనుకుల నరేష్, వినీత్, విష్ణు, చందు, అశ్విత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ హైకోర్ట్ జడ్జ్ కృష్ణమోహన్ ను సత్కరించిన నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం.


ట్రై నెట్ న్యూస్၊ 28,ఆగస్టు 2026



ఏపీ హైకోర్టు జడ్జ్ బి కృష్ణమోహన్ కృష్ణవెల్లొప్పొడికొండపె నస్వయంభువుగా వెలసిన వెంకటేశ్వరస్వామిదేవాలయంఅభివృద్ధికి నోచుకుంటుందని,కోట్లది రూపాయలు వెచ్చించిప్రభుత్వం,టీటీడీదేవస్థానాలఅభివృద్ధికిముందుకురావడం ఈప్రాంతఅదృష్టంఅనినవతరంపార్టీజాతీయఅధ్యక్షులురావుసుబ్రహ్మణ్యంఅన్నారు.బ ప్పూడికొండ పైన జరిగిన యాగంలో, గాలిగోపురం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.న్యాయమూర్తి కృష్ణమోహన్ దంపతులను నూతన వస్త్రాలతో సత్కరించారు. బైరావ సాదరావుకుమార్తె ప్రిన్సిపాల్ బైరానుజాతయాగ ద్రవ్యాలుఅందించారు.కుమారుడుప్రముఖవ్యాపార వేత్త బైరా దిలీప్ చక్రవర్తి అందించిన వస్త్రాలు, పూజ ద్రవ్యాలు అందుకున్న కృష్ణ మోహన్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ముందుగా కొండపై వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మామిడి నెహ్రూ,రావు రవితేజ,బైరా శ్రీను పాల్గొన్నారు.

ట్రై నెట్ న్యూస్၊ 28,ఆగస్టు 2026

### చిలకలూరిపేట పురపాలక సంఘం పరిధిలోని గడియారం సెంటర్ వద్ద



మత్స్య శాఖ మరియు పురపాలక సంఘం సాధారణ నిధుల ద్వారా రూ. 1.25 కోట్ల వ్యయంతోలి నూతనంగా నిర్మించిన మోడరన్ ఫిష్ ఒ మటన్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు పాల్గొని ప్రారంభించారు.

## రక్షాబంధన్ అనుబంధాలకు ప్రతీక యువనేత మండలనేని చరణ్ తేజ

ట్రై నెట్ న్యూస్၊ 28,ఆగస్టు 2026



చిలకలూరిపేట: భారతీయ సంస్కృతిలో అక్కాచెల్లెళ్లు, అన్నాదమ్ముల మధ్య ఉన్న అనురాగానికి, ఆత్మీయతకు రక్షాబంధన్ నిలువెత్తు నిదర్శనమని చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన యువ నాయకులు, సేవా ప్రదాత మండలనేని చరణ్ తేజ పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు, సోదర సోదరీమణులకు, వీర మహిళలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలనేని చరణ్ తేజ మాట్లాడుతూరక్తసంబంధాల విలువను చాటిచెప్పే పవిత్రమైన పండుగ రాఖీ అని, మహిళల రక్షణ, సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సోదరీమణులందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని, ప్రతి ఇంటా ఆనందం నిండాలని ఆయన తెలిపారు.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం,ఆగస్టు ,29, 2026

www.trinetnews.com

# రాయికల్ మున్సిపల్ పిట్టర్ గుమ్ముల భీమయ్య మరణించిన కుటుంబానికి -16500 అందించిన మున్సిపల్ సిబ్బంది

ట్రై నెట్ న్యూస్, 28,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీ ఫిట్టర్గా విధులు నిర్వహించిన గుమ్ముల భీమయ్య మృతితో మున్సిపల్ అధికారులు సిబ్బంది తీవ్ర సంతాపం తెలియజేస్తూ ఆయన కుటుంబానికి అండగా వుండేశీదుకు మున్సిపాలిటీ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ?16,500 ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ సందర్భంగా భీమయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ కిష్ట



సమయంలో వారికి ధైర్యం మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు భీమయ్య మున్సిపాలిటీలో ఫిట్టర్గా విధులను నిబద్ధతతో బాధ్యతగా నిర్వహించారాని సిబ్బంది గుర్తుచేసుకున్నారు ఆయన అందించిన సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు నిరుద్యోగ కుటుంబానికి కష్టకాలంలో చేయుత నివ్వడం తమ బాధ్యతగా భావించి ఆర్థిక సాయాన్ని అందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మేనేజర్ బి వెంకటి,ప్రసాద్, హరీష్,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# తాటిపెల్లిలో యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్థల పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బృందం

ట్రై నెట్ న్యూస్, 28,ఆగస్టు 2026

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడుతోంది అని జగిత్యాల నియోజకవర్గం లో తాటిపల్లి శివారులో 25 ఎకరాల్లో ఎర్పాటు చేయనున్న యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ పనులను అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ

తెలంగాణ ముఖ్యమంత్రి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు ప్రధాన ఉద్దేశ్యం పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి సౌకర్యాలను ఒకే ప్రాంగణంలో అందించడం అని అన్నారు. 2500 మంది విద్యార్థులకు ఆధునిక



విద్యా సదుపాయాలు ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్య

హాస్టల్,భోజనంవంటివసతిసౌకర్యాలుప్రయోగశాల లు, లైబ్రరీ, కంప్యూటర్ సదుపాయాలు

క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు అందించడం ప్రాధాన్యత అని,విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం

అన్ని వర్గాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు

జగిత్యాల నియోజకవర్గానికి 200 కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య,ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,సర్పంచులు బొలిశెట్టి గంగారెడ్డి, కట్ట రాజేందర్,మాజీ జడ్పీటీసీ ముస్కు ఎల్లారెడ్డి,పెండెం రాములు,మాజీ సర్పంచ్ లు నక్కల రవీందర్ రెడ్డి,బాల ముకుందం,గంగారాం,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుభూమారెడ్డి,నాయకులు మల్లేశం గౌడ్,సురేష్,సదానందం,సతీష్,గంగారెడ్డి,మహేష్, మనోజ్,దిలీప్,వెంకటేష్,ఎమ్మార్వో హకీమ్,ఏఈ లు శశి,ధనుంజయ్,తాటిపల్లి,చల్గల్,మోరపల్లి గ్రామాల నాయకులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అంబారిపెట వెంకటేశ్వర స్వామి గిరి ప్రదక్షిణలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దంపతులు

ట్రై నెట్ న్యూస్, 28,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా అంబారిపేట వెంకటేశ్వర స్వామి వారిపవిత్రసన్నిధిలోప్రత్యేక పూజలు నిర్వహించడం, స్వామివారిని పల్లకిలో తీసుకువచ్చి గిరి ప్రదక్షిణలో పాల్గొనడంఎంతోఆధ్యాత్మికఆనందాన్ని కలిగించింది అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.వెంకటేశ్వరస్వామివారిఆశీస్సులుఅంబారిపేటగ్రామప్రజలపై, జగిత్యాల నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూఉండాలనిమనస్ఫూర్తిగాకోరుకుంటున్నాను.ప్రజలందరూసుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో అభివృద్ధి చెందాలని స్వామివారినిప్రార్థించారు.మనసంస్కృతి,సంప్రదాయాలను కాపాడుతూ ఆలయాలను అభివృద్ధి చేసుకోవడం ఇతర మతాలను గౌరవించడం మనందరి బాధ్యత. భక్తుల సౌకర్యాల కోసం



ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటాను అన్నారు.ఈ గిరి ప్రదక్షిణలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. స్వామివారి కృపాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని కోరుకున్నారు....ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్,ఉప సర్పంచ్ గంగాధర్,ఆలయ



చైర్మెన్మల్లేశం, నాయకులు సమిండ్ల శ్రీనివాస్,బాల ముకుందం,ఏఎంసీ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి,నోముల శేఖర్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ ాజి రెడ్డి,నారాయణ,గంగారెడ్డి,వెంకటేష్,చిరంజీవి,నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి పూర్ వెంకటేశ్వర స్వామి మొదటి గిరి ప్రదక్షణలో పాల్గొన్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్

ట్రై నెట్ న్యూస్, 28,ఆగస్టు 2026

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో వేంకటేశ్వర స్వామి మొదటి గిరి ప్రదక్షణ లో పాల్గొని స్వామి వారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు గ్రామ సర్పంచ్



నల్ల కవిత స్వామి రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడిగేలా గంగారెడ్డి మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ వార్డ్



సభ్యులు చెరుకు సువర్ణ నాయకులు చందా రాజేశం భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ మాసం రాఖీ పౌర్ణిమ సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.తులసి దళాభిషేకం అమ్మ వారికి పూల అలంకరణ జగిత్యాల చింతకుంట అమ్మ వారి నిజరూపదర్శనం అమ్మ వారికి ముడుపు సమర్పణ

ట్రై నెట్ న్యూస్, 28,ఆగస్టు 2026

జగిత్యాల పట్టణ చింతకుంట లోని సూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయం లో ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శ్రావణ మాసంరాఖీ పౌర్ణమి శుక్రవారం పౌర్ణమిపర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, తులసి దళాభి షేకం లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. శ్రావణ మాసం సందర్భం గా .కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ముగ్గురిని ఎంపిక చేసి వారికి బహుమతులు యివ్వడం జరిగినది. అలాగే అమ్మ



వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు

ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్



వొడ్నాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి భారతాల సాగర్- గీత, మహిళా సభ్యులు వొడ్నాల లత, వడ్ల గట్ట స్వాతి, కావ్య శ్రీ, ప్రియాంక,సుశీల, గంగమ్మ, జమున, శోభ,

అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ గా కర్రి జయలక్ష్మి శ్రీనివాస్

ట్రై నెట్ న్యూస్, 28,ఆగస్టు 2026

పశ్చిమగోదావరి జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ గా కర్రి జయలక్ష్మి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణం రాజు ను గురువారం



మర్యాదపూర్వకంగా కలిసి ఆమె ధన్యవాదాలు తెలిపారు. భీమవరం పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో తనకు సభ్యురాలిగా అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుకు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌లో రక్షాబంధన్ వేడుకలు

ట్రై నెట్ న్యూస్, 28,ఆగస్టు 2026

వరంగల్ నగరంలోని మట్వాడ పోలీస్ స్టేషన్ లో ఘనంగా రాఖీ పండుగను జరుపుకున్నారు. మహిళా పోలీస్ అధికారులు, తోటి అధికారులు మరియు సిబ్బందితో కలిసి పవిత్రమైన రక్షాబంధన్ పండుగను ఘనంగా జరుపుకున్నారుఈ



వేడుకలు పోలీస్ కుటుంబంలో సోదరభావం, పరస్పర గౌరవం, ఐక్యత మరియు స్నేహభావానికి ప్రతీకగా నిలిచాయి.

ఈ సందర్భంగా అధికారులు మరియు సిబ్బంది పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుని, పండుగ స్ఫూర్తిని పంచుకున్నారు. పోలీస్ కుటుంబంలో ఐక్యత, నమ్మకం మరియు పరస్పర సహకారం మరింత బల పడుతుందని మట్టవాడ పోలీస్ స్టేషన్ సిఐ కరుణాకర్ రావు అన్నారు.

# అమరావతి రాజధాని అభివృద్ధికి ఊపు.. రూ.1,437 కోట్లతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సీఆర్డీఏ ఆమోదం!

ట్రై నెట్ న్యూస్, 28,ఆగస్టు 2026

పూర్తి వార్తా వివరాలు:ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీసీఆర్డీఏ (APCRDA) 65వఅత్యున్నతసమావేశంఅత్యంతకీలకంగానిర్వహించబడింది.ఈ సమావేశానికి మంత్రులు పి. నారాయణ, పయ్యావుల కేశవ్‌తో పాటు మున్సిపల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్, ఏపీసీఆర్డీఏ కమిషనర్ విజయరామరాజు తదితర ఉన్నతాధికారులు హాజరై పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రూ.1,437 కోట్ల భారీ అంచనా వ్యయంతో మౌలిక వసతులు కల్పించేలా ప్రణాళికలు రూపొందించగా, ఈ సమావేశంలో



వాటికి అధికారికంగా ఆమోదం లభించింది.

అమరావతిలో ఆగిపోయిన భవన నిర్మాణాలు, రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ వంటి ఇతర కీలక ప్రాజెక్టులను పునరుద్ధరించి వేగంగా పూర్తి చేసేందుకు కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతోనూ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించి తగిన దిశానిర్దేశం చేశారు.

# అమరావతిలో జగన్ రాఖీ వేడుకలు.. టీడీపీ విమర్శలు!



ట్రై నెట్ న్యూస్, 28,ఆగస్టు 2026

పూర్తి వార్తా వివరాలు:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమరావతిలో మహిళా నేతల నుంచి రాఖీలు స్వీకరించడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. వైసీపీ మహిళా నేతలు ఆయనను కలిసి ముందుగానే రాఖీ వేడుకలు జరుపుకున్నారు.ఈ పరిణామంపై అధికార తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. ప్రజా సమస్యలపై నిలదీసి పోరాడాల్సిన ప్రధాన ప్రతిపక్ష నేత రాష్ట్రానికి దూరంగా ఉంటున్నారని టీడీపీ నేతలు మండిపడుతున్నారు.ప్రతి వారాంతంలో వైఎస్ జగన్ రాష్ట్రంలో ఉండరని, తరచూ బెంగళూరు వెళ్లడం ఆయనకు పరిపాటిగా మారిందని టీడీపీ ఎద్దేవా చేసింది. రాష్ట్రంలో ప్రజా సమస్యలు గాలికి వదిలేసి ఇలాంటి కార్యక్రమాలకు మాత్రమే సమయం కేటాయిస్తున్నారని అధికార పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.

# పల్నాడులో ఖనిజ అన్వేషణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్.. జిల్లాలో భారీ పరిశ్రమలకు బాటలు!

ట్రై నెట్ న్యూస్, 28,ఆగస్టు 2026

పూర్తి వార్తా వివరాలు:

పల్నాడు జిల్లాలో ఖనిజ సంపద వెలికితీతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన ముందడుగు వేసింది. జిల్లాలోని సుమారు 12 చదరపు కిలోమీటర్ల పరిధిలో, రాబోయే ఐదేళ్ల పాటు అరుదైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ (అరుదైన భూ లోహాలు) సహా అనేక కీలక ఖనిజాల ఉనికిని అంచనా వేసేందుకు కేంద్రం అధికారికంగా అనుమతులు మంజూరు చేసింది.

ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రస్తుతం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. దాచేపల్లి మండల పరిధిలో ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా, భూమికి అతి తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ ప్రత్యేక పరికరాల సహాయంతో గాలిలో సర్వే నిర్వహిస్తున్నారు. ఈ అన్వేషణ ద్వారా భూగర్భంలో ఉన్న ఖనిజ నిక్షేపాలపై కచ్చితమైన అంచనాకు వచ్చే అవకాశం ఉంది.గతంలో ఈ ప్రాంతంపై నిర్వహించిన ప్రాథమిక నివేదికల్లో సున్నపురాయి (లైమ్‌స్టోన్), ఇనుప ఖనిజం (ఐరన్ ఓర్), రాగి (కాపర్), మరియు సీసం (లెడ్) వంటి విలువైన



ఖనిజాలు పుష్కలంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుత సర్వేతో వాటి పూర్తి స్థాయి నిల్వలు వెలుగులోకి రానున్నాయి.

కేంద్ర ప్రభుత్వ తాజా అన్వేషణ విజయవంతమైతే, పల్నాడు ప్రాంతం పారిశ్రామికంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడుతుంది. రానున్న రోజుల్లో భారీ పరిశ్రమలు జిల్లాకు తరలివచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి, దీని ద్వారా స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

# పల్నాడు జిల్లా కాపు రాజకీయ జేఏసీ అధికార ప్రతినిధిగా జాజల రవికుమార్ నియామకం!



ట్రై నెట్ న్యూస్, 28,ఆగస్టు 2026

పూర్తి వార్తా వివరాలు:

పల్నాడు జిల్లా రాజకీయాల్లో మరియు సామాజిక సేవా రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన యువ నాయకుడు, కాపు సామాజిక వర్గ ప్రముఖుడు జాజల రవికుమార్ను 'కాపు పొలిటికల్ జేఏసీ' పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

ఈ నియామకానికి సంబంధించి కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వెల్లూరి శ్రీనివాసరావు స్వయంగా రవికుమార్‌కు అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా జేఏసీ పెద్దలు మాట్లాడుతూ.. రవికుమార్ గత కొంతకాలంగా కాపు సామాజిక వర్గానికి, స్థానిక ప్రజలకు చేస్తున్న నిరంతర సేవలను, అంకితభావాన్ని గుర్తించామని తెలిపారు. ఆయన సేవలను మరింత విస్తృతం చేసేలా ఈ బాధ్యతలు అప్పగించినట్లు స్పష్టం చేశారు.

రవికుమార్ నియామకం పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, సామాజిక సంఘాల నాయకులు మరియు యువజన సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ఘనంగా అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో సామాజిక వర్గ హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి ఈ నియామకం మరింత ఊతమిస్తుందని అభిప్రాయపడ్డారు.

# రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా అక్క చేత రాఖీ కట్టించుకున్న మోహన్ రావు పాటిల్



ట్రై నెట్ న్యూస్, 28,ఆగస్టు 2026

రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మోహన్ రావు పాటిల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకులు మోహన్ రావు పాటిల్ తన అక్క.చేతుల మీదుగా రాఖీ కట్టించుకుని ఆత్మీయ ఆశీర్వాదాలు అందుకున్నారు.



అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షా బంధన్ పండుగను వారు కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కా చెల్లెళ్ల రక్షణ బాధ్యత తమపై ఉందని, వారి క్షేమం కోసం ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు.

# సంకనపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం



**తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి**

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం సంకనపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ముగ్నరెగ్స్ ) నిధులతో సుమారు రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి

ఈ సందర్భంగా మద్దుల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలనలో గౌరవ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేకమైన ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని, ప్రజలకు అవసరమైన మెరుగైన సేవలను అందించేందుకు, ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు సంకనపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో,మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్ల తిరుపతి, పాక్స్ చైర్మన్ గూడా రాంరెడ్డి, ఎండపల్లి మండల అధ్యక్షులు గెల్లు చంద్ర శేఖర్ , ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేష్ ,ఆలయ కమిటీ చైర్మన్ పుదరి రమేష్,వెల్గటూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కుశ లక్మన్ ,సర్పంచుల ఫోరం అధ్యక్షులు సంగ రమేష్ , మరియు ఎండపల్లి మండల సర్పంచులు,మరియు,ఎంజిఆర్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనారు...

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు మేజర్ ధ్యాన్‌చంద్‌కు ఘన నివాళ్లు

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు, "ఖేలేగా భారత్ జీతేగా భారత్" నినాదంతో ఆగస్టు 28 నుండి 30 వరకు నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు మహబూబాబాద్‌లోని టి.జి.ఎం.ఆర్.ఎస్ బాలుర పాఠశాల1లో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.

భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి డా. ఓ. జ్యోతి హాజరై మాట్లాడారు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి మరియు శారీరక దృఢత్వం అలవడతాయన్నారు.ఆరోగ్యవంతమైన జీవన విధానానికి



ఆటలు ఎంతో దోహదపడతాయని,విద్యార్థులు క్రీడలను కెరీర్‌గా ఎంచుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్షా బంధన్ పర్వదినం సందర్భంగా భాగ్య నాయనమ్మ చేత రాఖీ కట్టించుకున్న మన్మడు పండుగల అభిగ్యాన్



ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పాటిల్ తన భాగ్య నాయనమ్మ.చేతుల మీదుగా రాఖీ కట్టించుకుని అభిగ్యాన్ ఆత్మీయ ఆశీర్వాదాలు అందుకున్నారు.అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రక్షా బంధన్ పండుగను వారు కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కా చెల్లెళ్ల రక్షణ బాధ్యత తమపై ఉందని, వారి క్షేమంకోసం ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని తెలిపారు.

ఈ రాఖీ కార్యక్రమంలో పండుగల ఫ్యామిలీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఫీజు బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

**బహుజనులకు విద్యను దూరం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**
**జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు.

మండలంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థుల చదువుకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందన్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తున్నా బకాయిలను విడుదల చేయకుండా ముఖ్య మంత్రిరేవంత్‌రెడ్డి మొండివైఖరి అవలంబిస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్రంలో దీక్షలు చేయడం కాకుండా ఢిల్లీలో దీక్ష చేపట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సుమారు రూ.1,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయించాలని



సూచించారు.

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీఈ మూడు పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. బహుజన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడాన్ని అడ్డుకునే విధంగా ప్రభుత్వాల వైఖరి ఉందని విమర్శించారు.బహుజన విద్యార్థుల విద్యా హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని యెర్రా కామేష్ పిలుపునిచ్చారు.

ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన జేబీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జేబీపీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వినయ్, సోనూ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 'సర్' ముసాయిదా గ్రామ సభ లో పాల్గొన్న జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లాలో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిబంధనల మేరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.

గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సర్ ముసాయిదా గ్రామ సభ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ** గ్రామసభల ద్వారా ఓటర్ల జాబితా వివరాలను ప్రజలకు చదివి వినిపించి, పారదర్శకంగా పరిశీలన చేపడుతున్నామని తెలిపారు. ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన (Shifted), మరణించిన ఓటర్ల వివరాలను సంబంధిత ఆధారాలతో నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం జాబితా నుంచి తొలగించే ప్రక్రియ చేపడుతున్నట్లు చెప్పారు.

ఈ వివరాలపై ప్రజల నుంచి అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

2002 నాటి ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ కాని ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు. సంబంధిత నోటీసులు వారం రోజుల్లో ఓటర్ల ఇళ్లకు చేరుతాయని, నోటీసులు అందుకున్న వారు



అందులో పేర్కొన్న గడువులోగా అవసరమైన ఆధారాలను సంబంధిత బిఎల్ఓ (దీూా)కు సమర్పించాలని సూచించారు.

ఆధార్ కార్డు కాకుండా రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, కుల ధృవీకరణ పత్రం తదితర గుర్తింపు పత్రాల్లో నిబంధనలకు అనుగుణంగా ఏదైనా ఒక పత్రాన్ని సమర్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. నోటీసులో పేర్కొన్న తేదీన లేదా అంతకంటే ముందే అవసరమైన పత్రాలను సమర్పిస్తే, పరిశీలన అనంతరం సంబంధిత ఓటరు వివరాలను ఆన్‌లైన్‌లో సరిచేసే చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

అదేవిధంగా ఓటర్ల డేటాలో గుర్తించిన అసాధారణతలు (ూాఅశీఝశ్రీఅవం) ఉన్న వారికి కూడా నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పుట్టిన తేదీల్లో తప్పులు, కుటుంబ సభ్యుల మధ్య వయస్సుకు సంబంధించిన అసాధారణ వ్యత్యాసాలు, తెలుగుఇంగ్లీష్ అనువాదంలో ఇంటిపేర్లు మారడం వంటి డేటా లోపాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. సంబంధిత ఓటర్లు సరైన ఆధారాలను సమర్పించి తమ వివరాలను సరిచేసుకోవాలని సూచించారు.

ఓటర్ల జాబితా సవరణలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు అనవసరంగా తొలగిపోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అదే సమయంలో మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన వారి వివరాలను నిబంధనల ప్రకారం తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గ్రామసభల ముఖ్య ఉద్దేశం తొలగించబోయే ఓట్ల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేసి, వారికి అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం కల్పించడం, తద్వారా ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడమేనని స్పష్టం చేశారు.

ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని, తమ పేరు లేదా కుటుంబ సభ్యుల పేర్లకు సంబంధించి ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత బిఎల్ఓను సంప్రదించాలని కోరారు. నోటీసులు అందుకున్న వారు నిర్ణీత గడువులోగా స్పందించి అవసరమైన ఆధారాలను సమర్పించాలని సూచించారు.

బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి నోటీసుల పంపిణీ, ఆధారాల స్వీకరణ, వివరాల పరిశీలన తదితర ప్రక్రియలను నిబంధనల ప్రకారం చేపట్టాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు అధికారులకు సహకరించి, తమ ఓటు హక్కు వివరాలను సక్రమంగా నిర్ధారించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్ వర ప్రసాద్, ఎంపిడివో, బి ఎల్ వో లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లాలో గ్రామాల రీసర్వేను భూయజమానుల హక్కుల పరిరక్షణ కోసం అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లాలో చేపట్టిన గ్రామాల రీసర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలు, నిర్దేశిత కార్యాచరణ ప్రకారం అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని తహసీల్దార్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులకు (ఝూాం) గ్రామాల రీసర్వే ప్రక్రియపై సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రీసర్వే ద్వారా గ్రామాల్లోని ప్రతి భూ కమతాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఖచ్చితంగా కొలిచి, భూ రికార్డులను నవీకరించడం జరుగుతుందని తెలిపారు. భూ యజమానుల హక్కుల పరిరక్షణతో పాటు భవిష్యత్తులో భూ వివాదాలను నివారించడమే రీసర్వే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

రీసర్వే ప్రారంభానికి ముందు గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, భూ యజమానులు, పట్టాదారులు, రైతులు, ప్రజాప్రతినిధులకు సర్వే కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూములు, అటవీ భూములు, చెరువులు, కుంటలు, వాగులు, రహదారులు, శ్మశానవాటికలు, ప్రజా అవసరాలకు కేటాయించిన భూములు తదితర సామూహిక ఆస్తులను స్పష్టంగా గుర్తించి రికార్డు చేయాలని ఆదేశించారు.

సర్వే సమయంలో రెవెన్యూ రికార్డులు, పాత గ్రామ పటాలు, సేత్వార్, టిప్పన్, ఖాస్రా పహాణి, ప్రస్తుత భూ రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు మరియు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను సమగ్రంగా



పరిశీలించాలని తెలిపారు. పాత సర్వే నంబర్లు, కొత్త భూ కమతాల మధ్య సంబంధాన్ని తెలియజేసే కోరిలేషన్ స్టేట్‌మెంట్, ఫీల్డ్ రిజిస్టర్, ల్యాండ్ పార్సిల్ మ్యాప్, గ్రామ పటం తదితర రికార్డులను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా రూపొందించాలని సూచించారు.భూ కమతాల కొలతలు పూర్తయిన అనంతరం సంబంధిత భూ యజమానులకు నోటీసులు జారీ చేసి, వారి సమక్షంలో హద్దులను నిర్ధారించాలని తెలిపారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌లు వచ్చినప్పుడు వాటిని నిర్ణీత గడువులో స్వీకరించి, రికార్డులు మరియు క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించినతర్వాతనిష్పక్షపాతంగా పరిష్కరించాలని ఆదేశించారు.గ్రామ పాలనాధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, సర్వే బృందాలకు అవసరమైన భూ రికార్డులు, స్థానిక సమాచారం అందించాలని సూచించారు. గిర్దావర్లు రోజువారీ సర్వే పనులను పర్యవేక్షించాలని, తహసీల్దార్లు మండల స్థాయిలో మొత్తం ప్రక్రియను సమన్వయం చేస్తూ పురోగతిని నిరంతరం సమీక్షించాలని తెలిపారు.రీసర్వే అనేది కేవలం భూములను కొలిచే



కార్యక్రమం మాత్రమే కాదని, గ్రామంలోని ప్రతి అంగుళం భూమికి సంబంధించిన సమగ్రమైన, శాశ్వతమైన మరియు విశ్వసనీయమైన రికార్డును రూపొందించే కీలక కార్యక్రమమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి రీసర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

శిక్షణ కార్యక్రమంలో రీసర్వేకు సంబంధించిన ముందస్తు కార్యక్రమాలు, గ్రామ సరిహద్దుల నిర్ధారణ, గ్రౌండ్ ట్రూతింగ్, భూ కమతాల కొలత, మ్యాపుల తయారీ, రికార్డుల పరిశీలన, ఫారాలురిజిస్టర్ల నిర్వహణ, అభ్యంతరాల పరిష్కారం, తుది భూ రికార్డుల రూపకల్పన తదితర అంశాలను అధికారులకు సవివరంగా వివరించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో బి.ఎస్. లత అడిషనల్ కలెక్టర్ (రె) , ఫారెస్ట్ , ఆర్ & బి, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ జిల్లా అధికారులు , రెవెన్యూ మరియు సర్వేల్యాండ్ రికార్డుల శాఖ అధికారులు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వ్యవసాయమార్కెట్ చైర్మన్ కుమారుడి దోతి వేడుకలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

తొర్రూరు (ఆగస్టు 28)పట్టణంలోని అన్నారం రోడ్డులో ఉన్న బీఆర్ గార్డెన్ లో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి కుమారుడి దోతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి హాజరై వేడుకలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చిరంజీవిని ఆశీర్వదించి, అతని



భవిష్యత్తు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం అనుమాండ్ల తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ గీత ఆశ్రమాన్ని దర్శించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల.

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026



ఏలేరు రిజర్వాయర్ ఆఫీస్ వద్ద గల శ్రీకృష్ణ గీతాశ్రమాన్ని ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ శుక్రవారం సందర్శించారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా సత్య ప్రభ ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సత్య ప్రభ మాట్లాడుతూ శ్రీకృష్ణాశ్రమం లో నిర్వాహకులు భక్తి పారవశ్యంతో చేస్తున్న ప్రత్యేక పూజలను గీతాపారాయణాన్ని చూసి మంత్రముగ్ధులయ్యారన్నారు. ప్రజలలో దైవభక్తి శ్రద్దలు ఉంటే ఆనందకరమైన జీవనాన్ని కొనసాగిస్తానన్నారు. అలాగే ఆశ్రమంలో ప్రతి పౌర్ణమికి మహిళలు నిర్వహిస్తున్న అన్న సమారాధనను అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతోపాటు ఆశ్రమ నిర్వహకులు బూడి పైడి బాబు, పొలమూరు రమాదేవి, బూడి రాంబాబు, సత్య ప్రసాద్, చంద్రకళ లక్ష్మి రాంబరికల ముక్కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి : ఐ సి టి సి కౌన్సిలర్ దుర్గాప్రసాద్






ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

ముమ్మిడివరంలోనిడాక్టర్.ఎం.జి.ఆర్.ప్రభుత్వజూనియ ర్ కళాశాలనందు శుక్రవారం ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ ఏర్పాటు చేయడం జరిగింది. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (నాకో),ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్నియంత్రణసంస్థ (ఏపీసాక్స్) మార్గదర్శకత్వంలో దిశా(డిస్ట్రిక్ట్ఇంటిగ్రాటెడ్స్ట్రాటెజీఫర్హెచ్ఐవి/ఎయిడ్స్)డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా ఆధ్వర్యంలో చేంజెస్(CHANGES-CSC) చేంజెస్ సి.ఎస్.సి స్వచ్ఛంద సంస్థ, డాక్టర్. ఎం.జి.ఆర్.ప్రభుత్వజూనియర్ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ సమక్షంలో కళాశాల నందు ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగినది.కళాశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మీప్రశాంతి అధ్యక్షతన మాట్లాడుతూఆరోగ్యకరమైనసమాజనిర్మాణంలో యువత ప్రతిఒక్కరు భాగస్వాములుకావాలన్నారు.స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం-ఐ.సి.టి.సి. కౌన్సిలర్ ఎం.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎయిడ్స్ పట్ల విజ్ఞానం కలిగి ఉందాం - సురక్షితమైన జీవితాన్ని పొందుదాం అని సూచించారు.అనంతరం ఏపీసాక్స్ ముద్రించిన విజ్ఞాన సమాచార కరపత్రాలనువిద్యార్థులకుఅందజేయ డంజరిగినది.కార్యక్రమంలో చేంజెస్ ఫీల్డ్ సిబ్బంది ఎ.దుర్గ, క్లబ్ సమన్వయకర్త కె.శ్రీనివాస్, అధ్యాపకులు ఎ.కిరణ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగపుత్రుల బోనాలు

## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ



ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

పెంట్లవెల్లి మండల కేంద్రంలో గంగపుత్రుల ఆధ్వర్యంలో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బోనాలను అలంకరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు, నైవేద్యాలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.బోనాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.

ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం నాయకులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం బోనాల పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ అమ్మవారిని కొలుస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాన దేవుడిని కరుణించమని వేడుకుంటూ కుడికిళ్లలో కప్పల ఊరేగింపు

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026



వర్షాలు కురవక పంట పొలాలు ఎండిపోతుండటంతో, వరుణ దేవుని కరుణ కోసం శుక్రవారం కుడికిల్ల గ్రామంలో మహిళలు సాంప్రదాయబద్ధంగా తల్లి ఆచారాన్ని నిర్వహించారు. ఈ మేరకు కర్రకు వేప మండలను కట్టి, అందులో కప్పను ఉంచి గ్రామ వీధుల్లో ప్రతి ఇంటింటికీ తిరుగుతూ వానలు పడాలని వేడుకున్నారు. ఎండలు తీవ్రమై, వర్షాలు లేక కరువు పరిస్థితులు దాపురించినప్పుడు వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు ఈ పురాతన ఆచారాన్ని పాటిస్తారు. పచ్చని వేప కొమ్మల నడుమ కప్పను ఉంచి ఊరేగిస్తే, వరుణ దేవుడు శాంతించి సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాడని గ్రామస్తుల నమ్మకం.?పాటలు పాడుతూ, నీళ్లు చల్లుతూ ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మహిళలు వేప మండలు పట్టుకుని ఊరంతా తిరుగుతూ రామోజీ రామా.. వరుణ దేవా వానలు కురిపించు అంటూ సాంప్రదాయ జానపద గేయాలు పాడుతూ నివేదించారు. ఇంటింటికీ వెళ్లినప్పుడు గృహిణులు మహిళల కాళ్లపై నీళ్లు చల్లి, కప్ప తల్లికి పసుపు కుంకుమలు సమర్పించి, బియ్యం, ధాన్యం లేదా కానుకలను దానంగా ఇచ్చారు. సకాలంలో వర్షాలు పడక విత్తనాలు మొలకెత్తడం లేదని, ఇప్పటికే వేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకాశం వైపు చూసి అలసిపోయిన వేళ, ప్రకృతే తమను కాపాడాలని ఈ సాంప్రదాయ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పూజల ఫలితంగా త్వరలోనే వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండి పంట పొలాలు పచ్చదనంతో విలసిల్లుతాయని గ్రామీణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు

## భక్తులకు పూజా సామాగ్రి, రూపులు అందజేత



ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి ఆలయంలో పసుపు కొమ్ములతో సౌభాగ్య వ్రత పూజలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా మరిడమ్మ అమ్మవారి ఆలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు భక్తుల అమ్మవారికి సమర్పించిన పసుపు కొమ్ములతో నిర్వహించారు. ఈ పూజలో పెద్దాపురం పరిసర ప్రాంతాల నుంచి మాత్రమే కాకుండా దూర ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పాల్గొన్నారు. శ్రావణమాసంలో ఆలయ అధికారిణి, దేవాదాయ సహాయ కమిషనర్ కే విజయలక్ష్మి భక్తులు సమర్పించిన దోసెడు పసుపు కొమ్ములతో సౌభాగ్య వరలక్ష్మి వ్రత పూజలను నిర్వహించారు. ఆలయ పండితులు, అర్చకులు ఈ సౌభాగ్య వ్రత పూజలను భక్తులతో శాస్త్రక్తంగా జరిపించారు. పూజలకు అవసరమైన పూజ సామాగ్రిని, రూపులను భక్తులకు దేవాలయం తరఫున అందజేయడంతో పాటు అమ్మవారి పసుపు కొమ్ములను, ప్రత్యేక ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ పూజలో ఆలయ సిబ్బంది, ఆలయ ధర్మకర్త శ్రీహర్ష కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో

## ఆపదలో నేనున్నానంటూ... ఆపన్నహస్తం!

-మానవత్వమే తన బలంగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ నేత సురగౌని నిర్మల నిరంజన్ గౌడ్

- క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న యువతికి రూ.20వేల ఆర్థిక సాయం

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026



ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమనే మాటను చేతల్లో చూపిస్తున్నారు కొల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సురగౌని నిర్మల నిరంజన్ గౌడ్ దంపతులు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి తాము ఉన్నామనేభరోసాకల్పిస్తూ,ఆపన్నహస్తం,అందిస్తున్నారుకొల్లాపూర్ మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన శ్వేత (27) కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు, కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో ఆమె కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న నిర్మల నిరంజన్ గౌడ్ దంపతులు శుక్రవారం హైదరాబాద్లోని ఆసుపత్రికి వెళ్లి శ్వేతను పరామర్శించారు.ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంతరం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచినందుకు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ...రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్నవారికి తనవంతు సాయం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని నిర్మల నిరంజన్ గౌడ్ దంపతులు పేర్కొన్నారు.ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, "మీకు మేమున్నాం.. ధైర్యంగా ఉండండి" అనే భరోసా కల్పించడం బాధిత కుటుంబానికి మరింత మనోధైర్యాన్ని ఇచ్చింది. దీంతో నిర్మల నిరంజన్ గౌడ్ దంపతుల సేవా దృక్పథంపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## నీళ్లరేవు- అడవి పేట రహదారికి మహర్దశ : ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026



కాట్రేనికోన మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతున్నాయి. శుక్రవారం ప్రభుత్వ విప్,ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు కాట్రేనికోన మండలం పరిధిలోని మొత్తం ఐదు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రారంభోత్సవ, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
కాట్రేనికోన మండల లోని ప్రధానంగా శివారు గ్రామాలైన నీళ్లరేవు--వయ అడవిపేట రహదారి పనులకు రూ. 10.67 కోట్ల అంచనా వ్యయంతో, సుమారు 19 కిలోమీటర్ల బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చాలా ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రహదారి అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇచ్చిన కూటమి ప్రభుత్వం. సముద్ర తీర ప్రాంతంలో జీవిస్తున్న ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈ రహదారి సమస్యను శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు రాష్ట్ర ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి ప్రత్యేకంగా తీసుకువెళ్లారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించింది.అలాగే చిర్రయానం హాబిటేషన్లో రూ. 41.40 లక్షల వ్యయంతో చేపట్టిన పైప్లైన్, 334 ట్యాపుల ఏర్పాటు పనులను, గెద్దనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బక్కివారిపేట హాబిటేషన్లో రూ. 95.60 లక్షల వ్యయంతో నిర్మించిన 40 కేఎల్ ఓవర్హెడ్ నీటి నిల్వ ట్యాంక్ను, కొప్పిగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని రవులచెరువు హాబిటేషన్లో రూ. 40.84 లక్షల వ్యయంతో నిర్మించిన 20 కే. ఎల్ ఓవర్హెడ్ నీటి నిల్వ ట్యాంక్ను, పల్లంకుర్ర గ్రామ పంచాయతీ పరిధిలోని పెద హెచ్పేట హాబిటేషన్లో రూ. 24.10 లక్షల వ్యయంతో నిర్మించిన 30 కే. ఎల్ ఓవర్హెడ్ నీటి నిల్వ ట్యాంక్ను ప్రారంభించారు.
మొత్తం రూ. 12.69 కోట్లకు పైగా వ్యయంతో కాట్రేనికోన మండలంలో ఈ ఐదు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముమ్మిడివరం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, సురక్షితమైన తాగునీటి సదుపాయం, మౌలిక వసతులు కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలను కూడా సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, రాష్ట్ర నాయకులు నాగిడి నాగేశ్వరరావు,కాట్రేనికోన మండల కూటమి సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

## రూ.4 కోట్లతో ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి-ఎమ్మెల్యే సత్యప్రభ

అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ

పీఎం ఉషా పథకం ద్వారా నూతన తరగతి గదుల నిర్మాణం

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026







ఏలేశ్వరం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ (పీఎం--ఉషా) పథకం ద్వారా సుమారు రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో పీఎం--ఉషా పథకం ద్వారా కళాశాలకుఅదనపుతరగతిగదులనిర్మాణంచేపట్టడం సంతోషకరమన్నారు.విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.విద్యార్థులు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని బాగా చదివిఉన్నతశిఖరాలకుఎదగాలనిఆకాంక్షించారు.కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ డి. సునీతతో పాటు కళాశాల సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు.నూతన తరగతి గదులు అందుబాటులోకి రావడంతో విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యాభ్యాసం చేసే అవకాశంకలుగుతుందనిపేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొదిరెడ్డి గోపి,మూదినారాయణస్వామి,అలమండచలమయ్య, లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,అన్నవరం ట్రస్ట్ బోర్డు మెంబెర్ ధనేకుల సూర్యభాస్కరంవీరభద్రం,గట్టెంవెంకటరమణ,జిగటాపు సూరిబాబు,వైభోగుల సుబ్బారావు,ఎండగుండి నాగబాబు,సామంతులగోపి,దొంతంశెట్టిశైలజ,ఎంఈఓ అబ్బాయి,డాక్టర్ సకిరెడ్డి విజయబాబు, కళాశాల ప్రిన్సిపాల్ డి సునీత,ప్రయోగమూర్తి,కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాధురి విద్యాలయంలో ఘనంగా సరస్వతీ పూజ

-విద్యార్థుల భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహణ..

- విద్యాభివృద్ధికి అమ్మవారి ఆశీస్సులు కోరిన విద్యార్థులు

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026










గొల్లప్రోలుపట్టణంలోని మాధురి విద్యాలయంలో శుక్రవారంసరస్వతీపూజనుఘనంగా నిర్వహించారు.
మాధురి విద్యాసంస్థల అధినేత కడారి తమ్మయ్యనాయుడు, ఆయన శ్రీమతి సీతాదేవి చేతులమీదుగాఉదయం9గంటలకుప్రత్యేకపూజాకార్యక్రమాలుప్రారంభమయ్యాయి.పురోహితులవేదమంత్రోచ్చారణల నడుమ పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులు భక్తిశ్రద్ధలతోసరస్వతీ దేవికి పూజలు నిర్వహించారు.విద్యార్థులుఅమ్మవారికివివిధప్రసాదాలనుసమర్పించి,కొబ్బరికాయలుకొట్టిప్రత్యేక పూజలు చేశారు.అనంతరంతీర్థప్రసాదాలనుస్వీకరించారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ విద్య, జ్ఞానం, మంచి ఫలితాలు సాధించేలా సరస్వతీ మాత ఆశీస్సులు అందించాలని ప్రార్థించారు. పూజా కార్యక్రమం అనంతరం పాఠశాలలోని విద్యార్థులందరికీ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి ప్రసాద వితరణ చేశారు.విద్యార్థుల్లో భక్తి భావనతో పాటు విద్యపై ఏకాగ్రత, సానుకూల ఆలోచన పెంపొందించేందుకు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గాడ శివాలయంలో ఘనంగా శ్రావణ పౌర్ణమి వేడుకలు..

## రాఖీలతో పరమేశ్వరుడికి ప్రత్యేక అలంకరణ..

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026



కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలోని శ్రీ పంచాయతన సమేత శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాలు (50 సంవత్సరాలు), రికార్డు స్థాయిలో కొనసాగుతున్న భజన కార్యక్రమాల సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు ఆధ్వర్యంలో రామలింగేశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని మహిళలు భక్తిశ్రద్ధలతో సమర్పించిన రక్షాబంధనాలను పరమేశ్వరుడికి సమర్పించి, స్వామివారికి వాటితో ప్రత్యేక అలంకరణ చేశారు.అదేవిధంగా శ్రీ లలితాదేవికి ఏకాదశ రుద్రాభిషేకం, నూతన వస్త్రాలతో విశేష అలంకరణ నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహికంగా లలితా సహస్రనామ కుంకుమార్చన చేశారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ సేవా సభ్యులు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా మనందరికీ పరమేశ్వరుడే రక్ష.. సర్వ జగద్రక్ష అని పేర్కొన్నారు. భక్తులు సమర్పించిన రక్షాబంధనాలను పరమేశ్వరుడికి సమర్పించడం ద్వారా స్వామివారి ఆశీస్సులతో సర్వజనులకు రక్షణ, శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.స్వర్ణోత్సవ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో కొనసాగుతున్న భజన కార్యక్రమాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించడంతో దుర్గాడ శివాలయం భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం,ఆగస్టు ,29, 2026

www.trinetnews.com

## పెదపూడి లో ఘనంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026



పెదపూడి లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు పెదపూడి సొసైటీ అధ్యక్షులు పుట్టా గంగాధర చౌదరి పెదపూడి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆరుమిల్లి అమ్మన్న చౌదరి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహ సెంటర్లో ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలకు ఆత్మ కమిటీ చైర్మన్ రావాడ నాగు మండల టిడిపి అధ్యక్షుడు తిబిరిశెట్టి గణేష్ మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ జుత్తుక వెంకటకృష్ణ జి మామిడాడ సొసైటీ అధ్యక్షుడు గోపిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా తొలుత అతిధులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం పుట్ట గంగాధర్ చౌదరి ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి టిడిపి నాయకులు, కార్యకర్తలకు వృద్ధులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి జనరంజక పాలనతో రాముడిలా రాజకీయ రణక్షేత్రంలో రథసారథి కృష్ణుడిలా వెంట నడిచే కార్యకర్తల పాలిట గెలిపించిన ప్రజలకు అన్నివేళలా సదా సేవకుడిగా మమ్మల్ని నడిపించే మార్గదర్శిగా నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నల్లమిల్లి కుటుంబ కీర్తి పతాకాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నారని ఉద్ఘోదించారు. ఈ కార్యక్రమంలో పెదపూడి నీటి సంఘం అధ్యక్షులు ఆరిమిల్లి వాసు కోరా రామన్న చౌదరి సహపురం చినబాబు చింతపల్లి బాబు పలివేల బుజ్జి ఎలిదింటి సుబ్రహ్మణ్యం కాకర ఆంజనేయులు మందపల్లి సత్యనారాయణ గుణ్ణం బుల్లి వెంకన్న ఆరుమిల్లి వీరన్న నిమ్మలపూడి గోపి కరోతి కొండ సుధా స్వామి వల్లూరి అన్నారం తోట విజయరావు తదితరులు పాల్గొన్నారు

## గల్లంతయిన మత్స్యకారులకు స్వాగతం.



ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

సముద్రంలో వేటకు వెళ్లి ఈనెల 3న గల్లంతైన కాకినాడ జిల్లా ఓడలరేవుకు చెందిన మత్స్యకారులకు ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మెల్సీ రాజశేఖర్ స్వాగతం పలికారు. వీరి ఆచూకీ పశ్చిమ బెంగాల్‌లోని శంకర్‌పూర్ జెట్టి వద్ద లభ్యమైంది. మత్స్యకారులు ప్రయాణిస్తున్న పడవ ఇంజిన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో తిరిగి స్వగ్రామానికి చేరుకోలేకపోయారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు ప్రభుత్వ సహాయంతో పశ్చిమ బెంగాల్‌లోని శంకర్‌పూర్ జెట్టి వద్ద ఉన్న మత్స్యకారులను సురక్షితంగా ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గం రమణయ్యపేటలోని ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం క్యాంపు కార్యాలయంలో కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబుతో కలిసి మత్స్యకారులకు స్వాగతం పలికారు. తమ కుటుంబ సభ్యులు సురక్షితంగా తిరిగి రావడంతో మత్స్యకారుల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఎస్సీ యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్

ట్రైనెట్ న్యూస్ 28,ఆగస్టు 2026



ఎస్సీ యువతకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఏపి ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ పత్రికా ప్రకటనలో తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిం చేందుకు, వివిధ వృత్తినైపుణ్య కోర్సుల్లో ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అభ్యర్థులకు కిసాన్ డ్రోన్ ఆపరేటర్, డ్రోన్ సర్వీస్ టెక్నీషి యన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రిక్ వెహికల్ టెక్నీషి యన్, సోలార్ పివి ఇన్స్టాలర్, ఎలక్ట్రికల్ వెహికల్ మెయింటెనెన్స్ టెక్నీషియన్, బ్యూటీ థెరపిస్ట్, జిడిఏ/ ఏఎన్ఎం/ జి ఎన్ ఎం / బీఎస్సీ నర్సింగ్/ పోస్ట్ బీఎస్సీ నర్సింగ్ వాళ్ళకు ఇజ్రాయెల్ లో రూ.1,99,770ల జీతంతో ఉపాది కల్పించబడును. ప్లంబరు జనరల్ కోర్సుల్లో శిక్షణ అందించడంతో పాటుగా, వారికి ఉపాది అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కు చెందిన ఎస్సీ యువత 8వ తరగతి, 10వ తరగతి, ఇంటర్ పూర్తిచేసి 21 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వారు అర్హులని, అభ్యర్థులు కుల ధృవీకరణపత్రం, ఆధార్, రేషన్ కార్డు, నకళ్ళు తో అయిదురోజులు లోగా ధరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకై ఎస్సీ కార్పొరేషన్ వెబ్సైట్ https://apsccorporation.ap.gov.in/qT మరియు 9849905961 ఈ.డి ఎస్.సి. కార్పొరేషన్, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, నెంబరుకు సంప్రదించ వచ్చని స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, చెల్లి అశోక్ తన ప్రకట నలో తెలిపారు.

## జియో సర్వీస్ మోసాలు అరికట్టాలి







ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

జియో మొబైల్ సర్వీస్ సెంటర్లు వినియోగదారులను నిత్యం మోసం చేస్తున్నారని గగ్గోలు పెడుతున్నారు. జియో భారత్ పేరుతో కీప్యాడ్ సెల్ ఫోన్లు 800 నుండి 1000 రూపాయలు కే అమ్మేస్తున్నారు. అయితే వాటి కి బ్యాటరీ సమస్య ఉన్న, చార్జర్ సమస్య ఉన్న వినియోగదారులకు కొనుగోలు చేసిన షాప్ నందు దొరకడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. సమీపంలోని సెంటర్లో కొనుగోలు చేసిన వినియోగదారులను అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కేంద్రం అమలాపురం పంపిస్తున్నారు. అయితే అక్కడికి వెళ్లేసరికి బ్యాటరీ స్టాక్ రాలేదని, చార్జర్లు కూడా లేవని వినియోగదారులను అనేకసార్లు పదేపదే చెప్పడంతో వ్యయ ప్రయాసలకు గురవుతున్నామని పలువురు వాపోతున్నారు. రెండు మూడు వారాలు గడిచిన తర్వాత వెళ్లేసరికి మీకు వారంటీ పూర్తయిపోయిందని సకాలంలో రాలేదని తిరిగి పంపుతున్నారని జియో సర్వీస్ సెంటర్ లో తీరును తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆయా మండల కేంద్రంలో జియో సెంటర్లో సామాన్యులు సెల్ఫోన్లు కొనుగోలు చేస్తే సర్వీస్ ఇవ్వడంలో సెల్ఫోన్ జియో కంపెనీ సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల రీఛార్జ్ చేయాలని ఆయా సెంటర్ల నుండి పదేపదే ఫోన్లు చేసి రీఛార్జ్ చేయించుకుంటున్నారని, తమకు సమస్య వస్తే వారెంట్ అయిపోయే వరకు సర్వీస్ ఇవ్వడం లేదని వినియోదారులు ఆరోపిస్తున్నారు. రీఛార్జ్ చేస్తున్నప్పటికీ ఆయా మండలాల్లో జియో నెట్వర్క్ సరిగ్గా ఉండటం లేదని ఇటువంటి సర్వీస్ వల్ల సామాన్య ప్రజలు మోసపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, జియో సెంటర్లు చేస్తున్న మోసాలపై జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ జరిపి సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని సర్వత్ర విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యుత్ అమరవీరుల స్ఫూర్తి ని కొనసాగిదాం

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026




2000 ఆగస్టు 28 న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలకు, ప్రపంచ బ్యాంకు సంస్కరణలకు వ్యతిరేకంగా హైదరాబాద్ బషీర్ బాగ్ లో జరిగిన మహత్తర విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామి సిపిఎం ఆధ్వర్యంలో పెద్దాపురం యాసలపు సూర్యారావు భవనం లో నివాళి అర్పించడం జరిగింది. సిపిఎం నాయకులు సిరిపురపు శ్రీనివాస్, చింతల సత్యనారాయణ అమరవీరుల చిత్రపటలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రపంచబ్యాంకు ఆదేశాలను అమలు చేయాలని ప్రయత్నించిన నాటి చంద్రబాబు ప్రభుత్వం ప్రజా ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వచ్చింది అన్నారు. రాక్షసంగా నాటి చంద్రబాబు ప్రభుత్వం ముగ్గురు ప్రాణాలు బలితీసుకుందని అన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం రకరకాల పేర్లతో ప్రజలపై వేస్తున్న విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని డిమాండ్ చేసారు. అదానీ కి లాభాలు పండిస్తూ, ప్రజలపై భారాలు వేసే ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు.
ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు డి సత్యనారాయణ, అప్పన్న, నరసింహామూర్తి, కూనిరెడ్డి అరుణ, రొంగల సుబలక్ష్మి, గునురి రమణ, చల్లా విశ్వనాధం, యాసలపు రమేష్ తదితరులు పాల్గొన్నారుు

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక.. రాఖీ పండుగ

## రక్షణ, ప్రేమ, ఆప్యాయతలకు ప్రతిరూపంగా రాఖీ.. తరతరాలుగా కొనసాగుతున్న పవిత్ర బంధం

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026



అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలకు, ఆప్యాయతలకు, పరస్పర నమ్మకానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు. శ్రావణ పౌర్ణమి రోజున నిర్వహించే ఈ పండుగలో సోదరీమణులు తమ సోదరులచేతికిరాఖీకట్టి,వారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అభివృద్ధిని కోరుకుంటారు. సోదరులు తమ సోదరీమణులకు అండగా నిలుస్తామని, కష్టసుఖాల్లో తోడుంటామని సంకల్పిస్తారు.

**రాఖీ అంటే ఏమిటి?**

‘రక్షా బంధన్’ అనే పదానికి ‘రక్షణకు సంబంధించిన బంధం’ అనే అర్థం ఉంది. ప్రేమతో కట్టే చిన్న రాఖీ దారం కేవలం ఒక అలంకారం కాదు.. ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమ, విశ్వాసం, బాధ్యతలకు ప్రతీక. సంప్రదాయంగా సోదరి సోదరుడి నుదుట తిలకం పెట్టి, హారతి ఇచ్చి, అతని మణికట్టుకు రాఖీ కడుతుంది. అనంతరం సోదరుడు ఆమెకు కానుక అందించి తన అండగా ఉంటానని హామీ ఇస్తాడు.

**రాఖీ పండుగ ఎందుకు వచ్చింది?**

రక్షాబంధన్‌కు సంబంధించి అనేక పౌరాణిక కథలు, సంప్రదాయ విశ్వాసాలు ఉన్నాయి. వాటిలో శ్రీకృష్ణుడు--ద్రౌపది కథ అత్యంత ప్రాచుర్యం పొందింది. శ్రీకృష్ణుడి వేలికి గాయం కావడంతో రక్తం కారుతుండగా, ద్రౌపది తన చీరలోని కొంత వస్త్రాన్ని చింపి ఆయన వేలికి కట్టిందని పురాణ కథనం. ద్రౌపది చూపిన ఆప్యాయతకు స్పందించిన శ్రీకృష్ణుడు ఆమెను ఎల్లప్పుడూ రక్షిస్తానని వాగ్దానం చేశాడని చెబుతారు. ఈ కథను రక్షాబంధన్‌లోని ప్రేమ, రక్షణ భావానికి ప్రతీకగా సంప్రదాయంగా చెబుతారు. మరో ప్రసిద్ధ కథ ఇంద్రుడు--ఇంద్రాణికి సంబంధించినది. దేవతలు, రాక్షసుల మధ్య యుద్ధంలో ఇంద్రుడు కష్టాల్లో ఉన్న సమయంలో ఇంద్రాణి పవిత్ర రక్షాసూత్రాన్ని ఆయన చేతికి కట్టిందని, ఆ రక్షాసూత్రం అనంతరం ఇంద్రుడికి విజయాన్ని అందించిందని భవిష్య పురాణం ఆధారంగా చెప్పే సంప్రదాయం ఉంది.
అలాగే మహాలక్ష్మి--రాజా బలికి సంబంధించిన కథ కూడా రక్షాబంధన్ సంప్రదాయంలో ప్రముఖంగా చెప్పబడుతుంది. మహాలక్ష్మి రాజా బలికి రక్షాసూత్రం కట్టి సోదరుడిగా స్వీకరించిందని, అనంతరం విష్ణుమూర్తిని వైకుంఠానికి తీసుకెళ్లేందుకు బలి అంగీకరించాడని పురాణ కథనం.
అన్నాచెల్లెళ్ల బంధమే కాదు.. మానవీయ బంధానికి ప్రతీక
కాలానుగుణంగా రాఖీ పండుగ అర్థం కూడా విస్తరించింది. ఇది కేవలం అన్నాచెల్లెళ్ల మధ్య బంధంగా కాకుండా ప్రేమ, గౌరవం, పరస్పర బాధ్యత, సహకారం, మానవత్వానికి ప్రతీకగా మారింది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, సమాజంలోని ఇతరుల మధ్య కూడా ప్రేమాభిమానాలను పెంపొందించే పండుగగా రక్షాబంధన్ నిలుస్తోంది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా 2026 రక్షాబంధన్ సందర్భంగా ఈ పండుగ కుటుంబాలు, స్నేహితులు, సమాజంలో పరస్పర విశ్వాసం, సున్నితత్వం, సహకారాన్ని బలపరచాలని సందేశమిచ్చారు.

**రాఖీ దారంలో దాగిన బంధం**

రాఖీ దారం ఎంత చిన్నదైనా.. అందులో దాగి ఉన్న భావం ఎంతో గొప్పది. చిన్ననాటి అల్లరి నుంచి జీవితంలోని కష్టసుఖాల వరకు అన్నాచెల్లెళ్ల బంధం ఎన్నో జ్ఞాపకాలను మోస్తుంది. పెళ్లిళ్లు, ఉద్యోగాలు, దూర ప్రాంతాల్లో నివాసం వంటి కారణాలతో దూరంగా ఉన్న సోదరులు, సోదరీమణులు సైతం ఈ రోజున ఒకరినొకరు గుర్తుచేసుకుంటారు. దూరాన్ని తగ్గించి అనుబంధాన్ని మరింత బలపరిచే రోజుగా రాఖీ పండుగ నిలుస్తోంది.

**బహుమతులకంటే బంధమే ముఖ్యం**

ప్రస్తుత కాలంలో రాఖీ పండుగ సందర్భంగా ఖరీదైన బహుమతులు, ప్రత్యేకమైన రాఖీలు, ఆన్‌లైన్ కానుకలు అందుబాటులోకి వచ్చినా.. ఈ పండుగ అసలు సందేశం మాత్రం ‘బహుమతి కాదు.. బంధమే గొప్పది’ అన్నదే. సోదరుడు సోదరీమణికి అండగా ఉండటం, సోదరి సోదరుడి క్షేమాన్ని కోరుకోవడం ద్వారా కుటుంబ బంధాలు మరింత బలపడతాయి.
అందుకే రాఖీ కేవలం చేతికి కట్టే దారం కాదు.. జీవితాంతం నిలిచే ప్రేమకు, నమ్మకానికి, ఆప్యాయతకు, పరస్పర రక్షణకు ప్రతీక.

## శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026



పెద్దాపురం రామారావుపేటలో గల శ్రీ ప్రకాష్ సినర్జీ పాఠశాలలో వ్యవహారిక భాషా ఉద్యమ నాయకుడుఅయిన గిడుగు వేంకట రామమూర్తి జయంతి సందర్భంగా జరుపుకునే మాతృ భాషాదినోత్సవవేడుకలు చాలా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ సాహితీవేత్త, సీనియర్ జర్నలిస్ట్, ధాత్రి టీవి అధినేత అయిన పమిడి కాల్వ మధుసూదన్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ మాతృమూర్తి పై, ఎంత ప్రేమను
చూపిస్తామో మాతృ భాష పై కూండా అంత ప్రేమను చూపించాలి అని, తెలుగు భాష అజంత భాష కావడం
వలన ప్రతీ పదాన్ని స్పష్టంగా పలికే వీలు వుంటుందని, ఏ యాస అయినా తెలుగు భాషలో కలిసిపోతుందని యతి ప్రాసలు, అలంకారాలు ఈ భాషకు జీవగఱ్ఱ కాబట్టే తెలుగు భాష సొగసు, మాధుర్యం ఇంతింత అని చెప్పలేం అని చెబుతూ
శ్రీ ప్రకాష్ విద్యాసంస్థలు తెలుగుభాషకు పెద్ద పీట వేస్తూ తెలుగును
బ్రతికిస్తున్నాయని ప్రశంసించారు.
పాఠశాల అకడమిక్ కోఆర్డినేటర్ యమ్. ప్రశాంతి మాట్లాడుతూ భాషను నేర్చుకోవడం చాలాకష్టమని, కమ్మనైన అమ్మభాష అయిన తెలుగు భాషను రక్షించుకోవలసిన బాధ్యత మన అందరిదని పేర్కొన్నారు.
పాఠశాలసీనియర్‌ప్రిన్సిపాల్‌యమ్.వి.వి.యస్. మూర్తి మాట్లాడుతూ అందరూ తెలుగు భాష సులభం అనుకుంటారని, కాని తెలుగు భాషలో ఎంతో పద సంపద వుందని, సామెతలు, జాతీయాలుఇలామరెన్నోప్రక్రియలు వున్నాయని విద్యార్థులు ప్రతీరోజూ ఒక కొత్తపదం, వారానికి ఒక పద్యం నేర్చుకోవాలని అప్పుడు తెలుగు భాష అజరామరంగా వుంటుందని అన్నారు. పాఠశాల డైరెక్టర్ సిహెచ్. విజయ ప్రకాష్ మాట్లాడుతూ తెలుగు భాష లో ఎన్నో మంచి మంచి పుస్తకాలు, మరెన్నో నీతి శతకాలు వున్నాయని వాటిని విద్యార్థులు వీలు దొరికినప్పుడు చదువుతూ వుండాలని, కనీసం తెలుగు వార్తాపత్రిక అయినా తరచుగా చదువుతూ వుండాలని అప్పుడే భాష వస్తుందని అక్షరాలను స్పష్టంగా అర్థ చేసుకుంటూ పలకాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ సినర్జీ విద్యార్థులు తరగతుల వారిగా ప్రదర్శించిన వర్ణమాల మరియు తిథులగేయం, నర్తించిన నృత్యం, గేయం మరియు శ్రీ శ్రీ ఖండికలు అందరినీ ఆకట్టుకున్నాయి.
అనంతరం పాఠశాలలో తరగతుల వారీగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు
ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ కో ఆర్డినేటర్ శ్రీమతి ప్రశాంతి, కల్చరల్ కో ఆర్డినేటర్ ఉషాచైతన్య, పెద్దాపురం, సామర్లకోట, కాకినాడ ప్రాంతాలకు చెందిన సాహితీవేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తయర్రవరంలో ధనలక్ష్మి అమ్మవారి 39వ వార్షికోత్సవ వేడుకలు

**అమ్మవారిని దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పలువురు ప్రముఖులు**

**శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు**

**దేవతా మూర్తుల వేషధారణలతో గ్రామ పురవీధుల్లో ఊరేగింపు**






ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

ఏలేశ్వరంమండలంకొత్తయర్రవరంగ్రామంలో కొలువైఉన్న ధనలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. 39వ వార్షికోత్సవంలో భాగంగా శ్రావణ శుక్రవారం రెండోవ శుక్రవారం కావడంతో భక్తులు ఆలయానికి పోటెత్తారు,
ధనలక్ష్మిదేవి, పరమ శివుడు, శ్రీరాముడుసీతా దేవి తదితరదేవతా మూర్తుల వేషధారణలు వేసి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు సాగారు. మేళ తాళాలు, బాజా బజంత్రీలు నడుమ వేష ధారణలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకొంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు.. ఎమ్మెల్యే సత్యప్రభ తో పాటు అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు ధనేకుల వీరభద్రరావు,లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్, నాయకులు బస్వా మహాలక్ష్మి ప్రసాద్, మైరాల కనకారావు, అదృష్టదీపుడు, గంగిరెడ్ల మణికంఠ, జిగటాపు సూరిబాబు, ఆలయ కమిటీ సభ్యులు కోసూరి శ్రీను, బీశెట్టి ప్రసాద్, ఏలూరి కృష్ణ, బర్రె బాలాజీ, తదితరులు పాల్గొన్నారు

## రియాన్ కార్తికేయరెడ్డికి పూర్తి న్యాయం... రాష్ట్ర బాలల హక్కుల కమిషన్

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026



రియాన్ కార్తీక్ రెడ్డికి పూర్తి న్యాయం, కుటుంబానికి రక్షణ కల్పిస్తామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అధ్యక్షులు వేటుకూరి సూర్యనారా యణరాజు వెల్లడించారు శుక్రవారం బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్మన్,వేటుకూరి సూర్య నారాయణ రాజు మరియు సభ్యులు ఎం రంగ సూర్య నారాయణ లు స్థానిక కలెక్టరేట్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు
ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడు తూ రావుల పాలెంలో 10 సంవత్సరాల బాలుడు రియాన్ కార్తీక్ రెడ్డిని పరామర్శించడం జరిగిందన్నారు.. కమిషన్ సభ్యుల బృందం బాలుడి తో వ్యక్తిగతంగా మాట్లాడి,అతను ఎదుర్కొన్న పరిస్థితులపై సమాచారాన్ని సేకరించామన్నారు..అనంతరం కాకినాడలో పోలీస్, విద్యా శాఖల అధికారులతో పాటు,బాలుడి పాఠశాల యాజమాన్యం మరియు రైఫిల్ శిక్షణ ఇచ్చిన స్పోర్ట్స్ అథారిటీ ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించామన్నారు. నిందితుడిని వేగంగా గుర్తించి అరెస్టు చేయడం లో తక్షణమే స్పందించిన జిల్లా పోలీస్ యంత్రాంగానికి కి కమిషన్ అభినందనలు తెలిపిందన్నారు. కేవలం 10 ఏళ్ల వయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోయేలా చేసి, బాలుడి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపిననిందితుడు సాదిక్ ఖాన్‌కు చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చూడాలని కమిషన్ స్పష్టం చేసిందన్నారు. ఈ కేసు రాబోయే రోజుల్లో నిర్వీర్యం కాకుండా పక్కా సాక్ష్యాధారాల తో ఎంక్వైరీ వేగవంతం చేయాలని అధికారులను కమిషన్ కోరిందన్నారు. అలాగే ఈ కేసును కోర్టు తదుపరి కస్టడీ విచారణ కోసం ఈనెల 2వ తేదీకి వాయిదా వేసినట్లు అధికారులు కమిషన్‌కు వివరించారన్నారు. మరోవైపు బాలుడి తాతగారు భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, విషయాలు బయట పెడితే తీవ్ర వాదులకు అప్పగిస్తానని నిందితుడు బెదిరించినందున, దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణం లోనూ దర్యాప్తు జరపాలని కోరమన్నారు ఈ నేపథ్యంలో బాలుడికి, అతని కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని కోనసీమ జిల్లా ఎస్పీని ఆదేశించడం జరిగింద న్నారు... అలాగే రాష్ట్ర డిజిపికి కూడా రక్షణ నిమిత్తం కమిషన్ హెడ్ క్వార్టర్స్ నుండి ఆదేశాలు జారీ చేయ నున్నామన్నారు. నూకరాజు కుటుంబానికి న్యాయం చేకూర్చేలా కేసు ను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషన్ కోరింద న్నారు. ఈ

## మొండి రోగాలను నయం చేసే మహిమాన్విత శ్రీవారి దివ్యక్షేత్రం.. ఎక్కడ ఉందో తెలుసా?



త్రై నెట్ న్యూస్: 28,ఆగస్టు 2026

తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో కొలువైన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఎంతో విశిష్టత, అద్భుతమైన చారిత్రక ప్రాధాన్యత ఉంది. ఇక్కడ స్వామివారు స్వయంభువుగా వెలిసి భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్నారు.
పూర్వం కాలంలో తీవ్రమైన కుష్టు వ్యాధితో బాధపడుతున్న ఒక భక్తుడు లేదా సాధువుకు శ్రీవారు కలలో ప్రత్యక్షమై దివ్య దర్శనమిచ్చారు. ఆ తర్వాత సమీపంలోని గుహలో 'తిరునామం' రూపంలో తాను వెలుసున్నట్లు స్వామివారు ఆ సాధువుకు స్వయంగా తెలిపారు.
ఆ దైవిక సంకల్పంతోనే ఆ సాధువుకు ఉన్న ప్రాణాంతక వ్యాధి పూర్తిగా నయమయింది. దీనితో ఆయన కృతజ్ఞతాభావంతో ఆ గుహలోనే స్వామివారిని ప్రతిష్ఠించి పూజలు చేస్తూ అక్కడ ప్రత్యేకంగా ఆలయాన్ని నిర్మించారు.
ఈ చారిత్రక క్షేత్రంలోని శ్రీవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటే ఎలాంటి మొండి రోగాలైనా నయమవుతాయని భక్తుల మనసులో ప్రగాఢమైన విశ్వాసం ఉంది. అందుకే చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటూ మొక్కులు చెల్లించుకుంటున్నారు

## పండుగల వేళ పెరిగిన చక్కెర ధరలు

త్రై నెట్ న్యూస్: 28,ఆగస్టు 2026



పండుగల సీజన్ సమీపిస్తున్న తరుణంలో సాధారణ ప్రజలకు షాకిస్తూ చక్కెర ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కేవలం ఒక్క నెల వ్యవధిలోనే చక్కెర ధరలు సుమారు 36 శాతానికి పైగా ఎగబాకడం గమనార్హం.
ధరల పెరుగుదల వివరాలు:
హైదరాబాద్ మార్కెట్లలో కిలో చక్కెర ధర గతంలో రూ. 65 ఉండగా, ప్రస్తుతం అది కాస్తా ఏకంగా రూ. 80కి చేరుకుంది. రాబోయే పండుగల సీజన్‌లో వినియోగం పెరగడం, అందుకు తగినట్లుగా డిమాండ్ విపరీతంగా పెరగడమే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు.

**పరిమిత విక్రయాలు (కోటా విధానం):**

ధరల నియంత్రణ మరియు కృత్రిమ కొరతను దృష్టిలో ఉంచుకుని పలు ప్రముఖ ఆన్‌లైన్ మరియు రిటైల్ సంస్థలు విక్రయాలపై పరిమితులు విధించాయి. బ్లింకిట్, జెప్టో వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌లలో ఒక కస్టమర్‌కు గరిష్టంగా కేవలం 5 కిలోల వరకు మాత్రమే కొనుగోలు చేసే అవకాశం కల్పించారు. అలాగే డిమార్ట్, రిలయన్స్ వంటి ప్రముఖ రిటైల్ స్టోర్లు అయితే మరింత కఠినంగా కేవలం 2 నుంచి 3 కిలోలకే చక్కెర అమ్మకాలను పరిమితం చేశాయి.

**ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలు:**

దేశవ్యాప్తంగా చక్కెర ఉత్పత్తి గణనీయంగా తగ్గడం.
మార్కెట్లో అనూహ్యంగా డిమాండ్ పెరగడం.
నిల్వలు క్రమంగా తగ్గిపోతుండటం వంటి ముఖ్యాంశాలే ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలని మార్కెట్ నిపుణులు వివరిస్తున్నారు

## నూతన వాణిజ్య విధానం వ్యవసాయ రంగానికి గొడ్డలిపెట్టు

త్రై నెట్ న్యూస్: 28,ఆగస్టు 2026



విత్తన చట్టంలో మార్పులు: కార్పొరేట్ శక్తుల వ్యాపార లాభాలను పెంచే దుద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం విత్తన చట్టంలో వ్యూహాత్మక మార్పులు చేస్తోందని తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ విధానాలు అమలైతే సాధారణ రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు.
రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలు: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు రానున్న రోజుల్లో మరింత ఉధృతమైన పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు.
కిసాన్ సభ జాతీయ మహాసభలు: భవిష్యత్ కార్యాచరణలో భాగంగా వచ్చే నవంబర్ నెలలో నల్లగొండ వేదికగా కిసాన్ సభ జాతీయ మహాసభలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.
ముఖ్య అతిథి ప్రసంగం: ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు ముఖ్య అతిథిగా విచ్చేసి దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై రైతులు సంఘటితమై తిరగబడాలని ఆయన పిలుపునిచ్చారు.

## అన్నా క్యాంటీన్‌లో సీఈవో ఆకస్మిక తనిఖీ.

**భోజన వసతులపై ప్రజల నుంచి ఆరా..**

త్రై నెట్ న్యూస్: 28,ఆగస్టు 2026



గొల్లప్రోలు పట్టణంలోని అన్నా క్యాంటీన్‌ను సీఈవో వంశీధర్ శుక్రవారం సందర్శించి అక్కడి భోజన వసతులను పరిశీలించారు. క్యాంటీన్‌కు భోజనం చేసేందుకు వచ్చిన ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న భోజనం, వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం క్యాంటీన్‌లోని పరిసరాలను పరిశీలించిన సీఈవో వంశీధర్.. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు క్యాంటీన్‌లో పారిశుధ్య ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.ప్రజలకు అందిస్తున్న భోజన వసతుల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి, అన్నా క్యాంటీన్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గుళ్ల సుబ్బారావు,కమిటీ సభ్యుడు గోపి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు గోవులకు రాఖీలు కట్టిన జంతు ప్రేమికురాలు

త్రై నెట్ న్యూస్: 28,ఆగస్టు 2026



జనగామ జిల్లా పాలకుర్తి ప్రాంతానికి చెందిన ప్రముఖ జంతు ప్రేమికురాలు దేవగిరి భార్గవి, రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని అత్యంత ఆప్యాయంగా తన పెంపుడు గోవులకు రాఖీలు కట్టి సోదర భావాన్ని ఘనంగా చాటుకున్నారు.
పర్వదినం సందర్భంగా వేదమంత్రాల పఠన నడుమ గోవులకుభక్తిశ్రద్ధలతోతిలకం దిద్ది, రాఖీలు అలంకరించి, హారతులు ఇచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.
సాధారణ మిఠాయిలకు బదులుగా గోవులకు ఎంతో ఇష్టమైన అరటి పండ్లు, పచ్చని ఆకుకూరలను స్వయంగా తినిపించి మూగజీవుల పట్ల తమ కుటుంబానికి ఉన్న అనంతమైన ప్రేమాభిమానాలను వ్యక్తపరిచారు.
మూగజీవులను కూడా కుటుంబ సభ్యులుగా భావించి ఆమె చూపిన ఈ అరుదైన ఆప్యాయతను, సంస్కృతిని స్థానిక గ్రామస్థులు మరియు చుట్టుపక్కల ప్రజలు ఎంతగానో కొనియాడుతూ అభినందించారు.

## మర్రిచెట్టు నుంచి కల్లు.. అరుదైన ప్రకృతి వింతతో పెద్దసంఖ్యలో తరలివస్తున్న జనం!

త్రై నెట్ న్యూస్: 28,ఆగస్టు 2026

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో అత్యంత వింతైన మరియు అరుదైన ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది.
సాధారణంగా తాటి లేదా ఈత చెట్ల నుంచి కల్లు వస్తుందనే విషయం తెలిసిందే, కానీ ఇక్కడ ఏకంగా ఒక పురాతన మర్రిచెట్టు వేరు నుంచి కల్లు ధారగా కారుతుండటం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది.
ఇటీవల ఆ ప్రాంతంలో వ్యవసాయ బావి పూడికతీత పనులు ముమ్మరంగా జరుగుతున్న సమయంలో, అక్కడ ఉన్న ఒక భారీ పురాతన మర్రిచెట్టు



తెగిపోయిన వేరు నుంచి తెల్లటి ద్రవం స్రవిస్తుండటాన్ని గీత కార్మికుడు ఆకుల శ్రీను నిశితంగా గమనించారు.

అది అచ్చం సహజసిద్ధమైన కల్లులా ఉండటంతో పాటు రుచిలోనూ అలాగే ఉండటాన్ని ఆయన నిర్ధారించుకున్నారు. దీనితో ఆ వేరు నుంచి కల్లును సేకరించిస్థానికంగా విక్రయించడం ప్రారంభించారు. చెట్టు నుంచి నేరుగా కల్లు కారడం ఏమిటనే ఆశ్చర్యకర విషయంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ ప్రకృతి వింతను కళ్లారా చూసేందుకు, ఆ విచిత్ర కల్లును రుచి చూసేందుకు పెద్దఎత్తున తరలివస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

## సీతారామ సాగర్ నీళ్లు సింగభూపాలెం చెరువుకు అందించేందుకు కృషి చేస్తా - ఎమ్మెల్యే కూనంనేని

త్రై నెట్ న్యూస్: 28,ఆగస్టు 2026

సీతారామ సాగర్ నీళ్లు సింగభూపాలెం చెరువుకు అందించేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.
శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని, జూలూరుపాడు మండలం, వినోబా నగర్ వద్ద ఉన్న సీతారామ సాగర్ రెగ్యులేటర్లను పరిశీలించారు.
అనంతరం సుజాతనగర్ మండలంలోని, సింగభూపాలెం చెరువును, అధికారులతో కలిసి ఎమ్మెల్యే కూనంనేని పరిశీలించారు. పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ
ఈ సీజన్లో సీతారామ సాగర్ నీళ్లు ఈ ప్రాంత రైతులకు అందించడం కోసం జూలూరుపాడు మండలంలోని వినోబా నగర్ వద్ద సీతారామ సాగర్ రెగ్యులేటర్ ను, అదేవిధంగా సింగభూపాలెం



చెరువును పరిశీలించి, అక్కడి నుంచి నీటిని మళ్లించడానికి పరిశీలించామని తెలిపారు. నేడు అధికారులతో కలిసి సీతారామ రెగ్యులేటరీ నుంచి సింగభూపాలెం చెరువు కు నీటిని తరలించే విషయంలో సాధ్య సాధ్యాలను పరిశీలించామని తెలిపారు.



సాధ్యమైనంత మేర సీతారామ నీళ్లు సింగభూపాలెం రైతులకు అందించడం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు అధికారులు, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు ఉన్నారు

## 100 ఫీట్ల రోడ్డు వద్ద అవస్థలు



త్రై నెట్ న్యూస్: 28,ఆగస్టు 2026

వరంగల్ మహనగరం లో సరిహద్దు మండలల్లో లేవీడి వర్షాభావం పరిస్థితి వల్ల గీసుకొండ, నర్సంపేట, దుగోండి చెన్నా రావుపేట మండలంల్లోని వివిధ గ్రామాలనుంచి వ్యవసాయ పనులు, కుల వృత్తిలు లేక గ్రామీణ ప్రాంత ప్రజలు వందలాది మంది గిరిజనులు, దళితులు, లంబాడీలు బలహీన, వెనుకబడిన కూలిలు,బీహార్, ఉత్తరప్రదేశ్ కూలీపనికై బతుకు దెరువుకై వరంగల్ ఏను మామూల మార్కెట్ 100 ఫీట్ల (లేబర్ కాలనీ) నర్సంపేట ప్రధాన జంక్షన్ రోడ్డుఅంతా రోజువారి గృహ నిర్మాణ పనుల నిమిత్తం( ఉప్పరి) మేస్త్రీలను అడ్డలో బ్రతిమాలాడుట కనిపిస్తోంది...
ఈ వలస కూలీలు తెలంగాణ ప్రభుత్వం కల్పించిన



ఉచిత బస్సుల్లో మహిళలు అడ్డమీదికి ఉదయం 7గంటలనుంచి 11 గంటలవరకు కూలి కోసం పడిగాపులు కాస్తున్నామని అని అన్నారు. కూలీ రేట్లు 600/- నుంచి 800వరకు గిట్టుబాటు అవుతుందని ఆదరా బాదరతో వస్తున్నామని అంటున్నారు.వీరు అందరికి నాయకత్వం వహించి ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వం కల్పించవలసిన ఆవశ్యకత కావాలి అని అంటున్నారు.ఈ వలస కూలీల వల్ల నగరంలోని ఇతర కూలీలకు పని దొరకడం లేదు అని ఇక్కడి వాళ్లు అంటున్నారు. ఇది మరో సమస్య వీరు పనులు దొరకక ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. మరొక విషయం ఏమిటంటే ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ ప్రధాన రోడ్డులు అన్నీ అబ్బనికుంట, క్రిస్టియన్ కాలనీ, గరీబ్ నగర్ , ఇందిరమ్మనగర్ , మెయిన్ రోడ్డు ఈ గృహ నిర్మాణ కూలీలతో కిట కిటలాడుతూ ఎన్నో ఏళ్లుగా ట్రాఫిక్ జామ్ అయి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని అంటున్నారు.ఇదే ప్రధాన రహదారిపై స్కూల్, కాలేజీ విద్యార్థుల బస్సులు, మరియు ఇదే రోడ్ నుంచి భారీ లోడ్ తో లారీలు భారీ వాహనాలు కూడా వరంగల్ గ్రెయన్ మార్కెట్ కు నడుస్తూన్నా అని అంటున్నారు. మరియు రాత్రి వేళలో వీధిలైట్లు లేక కూడా ఎన్నో ఆక్సిడెంట్లు కూడా అవుతున్నాయని అన్నారు. అంతేగాక హోటలు, కిరాణా దుకాణాలు, ఇతర చిరు వ్యాపారుల కొనుగోలు చేసే స్థానికులు ఎటు నుంచి ఏ లారి అయినా ఏ బస్సు అయినా వచ్చి ఢీ కొంటుందేమో అని భయపడు తున్నామని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఇక్కడ ట్రాఫిక్ పోలీసు లను మరియు ట్రాఫిక్ సిగ్నల్స్, మరియు వీధిలైట్లను ఏర్పాటు చేయాలని అక్కడికి వచ్చే కూలీలు మరియు ఇక్కడ ఉన్నటువంటి స్థానికులు అంటున్నారు.

## పోలీస్ స్టేషన్‌లో రక్షాబంధన్ వేడుకలు

త్రై నెట్ న్యూస్: 28,ఆగస్టు 2026

వరంగల్ నగరంలోని మట్వాడ పోలీస్ స్టేషన్ లో ఘనంగా రాఖీ పండుగను జరుపుకున్నారు.
మహిళా పోలీస్ అధికారులు, తోటి అధికారులు మరియు సిబ్బందితో కలిసి పవిత్రమైన రక్షాబంధన్ పండుగను ఘనంగా జరుపుకున్నారుఈ వేడుకలు పోలీస్ కుటుంబంలో సోదరభావం, పరస్పర గౌరవం, ఐక్యత మరియు స్నేహభావానికి ప్రతీకగా నిలిచాయి.
ఈ సందర్భంగా అధికారులు మరియు సిబ్బంది పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుని, పండుగ స్ఫూర్తిని పంచుకున్నారు. పోలీస్ కుటుంబంలో



ఐక్యత, నమ్మకం మరియు పరస్పర సహకారం మరింత బల పడుతుందని మట్టవాడ పోలీస్ స్టేషన్



సిఐ కరుణాకర్ రావు అన్నారు.

## క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

త్రై నెట్ న్యూస్: 28,ఆగస్టు 2026

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 1వ తేదిన నరసాపురం నియోజకవర్గంలో పర్యటిం చనున్న సందర్భంగా ఆయన ఏర్పాట్లును క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తదితరులు శుక్రవారం పరిశీలించారు. నరసాపురం నియోజకవర్గంలోకి రానున్న సందర్భంగా నియోజకవర్గంలోని మొగల్తూరు, నరసాపురం మండలంలోని పలు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎస్పీ నయీం అస్మీ స్థానిక ఎమ్మెల్యే నాయకర్ పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్, రెవెన్యూ, విద్యుత్, ఆర్అండ్బి అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను రోడ్ షో, ప్రజా వేదిక, వాహనాల పార్కింగ్ తదితర



ఏర్పాట్లును యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగాకలెక్టర్ నాగరాణి, జిల్లా ఎస్పీ నయీం అస్మి తదితరులు మొగల్తూరులోని కుక్కలవారితోట, పాతకాలువ సమీపంలోని కొండావారిపాలెం ప్రాంతం,నరసాపురం మండలంలోని పలు ప్రాంతాలను వారు పరిశీలించారు. ఆమె వెంట



జేసి కెఆర్ కల్పశ్రీ, అడిషనల్ ఎస్పీ డి.విశ్వనాథ్, ఆర్డీవో దాసి రాజు, డిఎస్పీ సుధాకర్, ఆర్అండ్బి ఎస్ఈ శ్రీనివాస్, డిఆర్డీఏ డిఎం ఎస్ వేణుగోపాల్, టీడీపీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, తహీల్దార్లు అహ్మద్ ఫరూక్, నాగార్జున, ఎంపీడీవో త్రిశూలపాణి తదితర అధికారులు పాల్గొన్నారు.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం,ఆగస్టు ,29, 2026

www.trinetnews.com

## నమ్మకం,అనురాగం, ఆప్యాయత,అనుబంధానికి ప్రతీక రాఖిపండుగ.

## అక్కా చెల్లెళ్ళకు అన్నదమ్ములు రక్షగా ఉండాలి.సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

రాఖీపండుగసందర్భంగాసోదరీమణులుసుదర్శనమ్మ,బాల కిష్టమ్మవారితోరాఖీకట్టించుకొనిఆశీర్వాదాలుతీసుకున్నారు .ప్రేమ,నమ్మకం,ఆప్యాయత,అనురాగం,అనుబంధాలకు ప్రతీక రాఖీ పండుగ అని తోబుట్టువులకు అన్నదమ్ములు రక్షగా ఉండాలి అని ఆకాంక్షించారు.



## రాజ్యాంగ పరిరక్షణ సభను జయప్రదం చేయాలి

## చట్టిరెడ్డిపల్లిలో కరపత్ర ఆవిష్కరణ.. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజలకు పిలుపు



ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

మార్కాపురం జిల్లాలో సెప్టెంబర్ 6న నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ గిద్దలూరు పట్టణ పరిధిలోని చట్టిరెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు, స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని నాయకులు, యువతకు పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా మాల ఉద్యోగుల అధ్యక్షులు గోపన శామ్యూల్ రాజు, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు మొలక చంద్రశేఖర్, ముద్దాస్ చంద్రశేఖర్, ముద్దాస్ జార్జి, మలక జంక్షన్, బీజ్జా రామాంజనేయులు, ముద్దాస్ పెద్దకోటయ్య, మలక బాబు, చెంచుల కిరణం, మొలక వసంతరావు, పరదేశి రవి, గుల్ల ఓబయ్య, ముద్దాస్ ప్రేమలత,చెంచులఅంకమ్మతదితరులుపాల్గొన్నారు.రాజ్యాంగ పరిరక్షణ సభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

## 27-08-2026 న

## ఏ వి ఓ పి ఏ మాచర్ల ఆధ్వర్యంలో ఏ వి ఓ పి ఏ ఫౌండర్ కృష్ణయ్య శెట్టి గారి వర్ధంతి

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

మరియు ఏ వి ఓ పి ఏ మాచర్ల ఎండ్ ప్రెసిడెంట్ జె వి కే ప్రసాద్ తండ్రి గారి స్వర్గీయ జయవరపు రామారావు తిది సందర్భంగా జడ్ పి హెచ్ స్ తుమరుకోట పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేయు నిమిత్తం 100 స్టీల్ ప్లేట్స్ పంపిణీ చేయడం జరిగింది.



## ఎర్రుపాలెంలో స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేసిన బండారు నరసింహారావు



ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

ఎర్రుపాలెం మండల కేంద్రంలో రైతు వేదిక నందు శుక్రవారం మధిర మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు స్మార్ట్ రేషన్ కార్డులను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రేషన్ కార్డు లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకరరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాసరెడ్డి తో కలిసి ప్రారంభించారు

తనంతరం మాట్లాడుతూ బండారు నరసింహారావు తెలంగాణ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సన్న బియ్యం ఇతర సరుకులను అందించేందుకు

స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్విని సీనియర్ నాయకులు అయిలూరి వెంకటేశ్వర్రెడ్డి ఉప సర్పంచ్ శభాష్ షేక్ ఇస్మాయిల్. కే.వెంకట్ నర్సయ్య బి.గోపాలరెడ్డి ముక్కెర రామకృష్ణారెడ్డి అయిలూరి రవీంద్రారెడ్డి ఆర్ ఐ రవికుమార్ ఎస్ కె.ఇమ్మంసా ధారా శ్రీనివాసరావు రెవిన్యూ సిబ్బంది రేషన్ కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు .

## అక్కాచెల్లెళ్ల అనురాగానికి రాఖీ పండుగ.

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

భారతీయ సంస్కృతి పండుగలో రాఖీ పౌర్ణమి ప్రత్యేక స్థానం అందులోకి ప్రేమానురాగాలకు కుటుంబ బంధాలకు అద్దంపట్టే పండుగ రాఖీ పౌర్ణమి ను రక్షబంధన్ అని అంటారు రక్షాబంధన్ అనే పదంలోనే దాని అంతరాత్మ ఉందని రక్ష అంటే కాపాడటం అని చెల్లెలు లేదా అక్క తన సోదరు చేతికి రాఖీ కట్టి ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించడమే పండుగ పరమార్థమని. ప్రతిఫలంగా సోదరుడు తన తోబుట్టుకు జీవితాంతం రక్షణగా ఉంటారని ఆమె కష్టసుఖాలలో తోడుగా నిలుస్తానని మాట ఇస్తాడు. నేటి యాత్ర నాగరికతలో పని ఒత్తిరిలో దూరమైన కుటుంబాలకు ఒక చోటుకు చేర్చడంలో రాఖీ పౌర్ణమి కీలక పాత్ర పోషిస్తుంది సొంత తోబుట్టులే కాకుండా రక్తసంబంధం లేకపోయినా సోదరా బావని పంచుకునే ప్రతి ఒక్కరికి రాఖీ కట్టక సాంప్రదాయం మన సమాజంలో ఉంది సరిహద్దులు దేశాన్ని కాపాడే సైనికులకు మహిళలకు రాఖీలు పంపడం ఈ పండుగ విషయాలు దృక్పథకు నిదర్శనంగా నిలుస్తుంది స్త్రీలను గౌరవం ఇవ్వడం వారి భద్రతకు బాధ్యత





వహించడం ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం. తోబుట్టుల మధ్య ఆపాయలను పునరుద్ధరించే ఈ రాఖీ పండుగ ను వేడుకను కేవలం ఆచారంగనే కాక సమాజంలో మహిళల రక్షణకు ప్రతి ఒక్కరు పునరా అంకితం అయ్యే శుభదినంగా జరుపుకుందామని ఆశిస్తున్నాం

## ప్రైమరీ స్కూల్లో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు





ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో రాఖీ పండగ వేడుకలు ఎంతోఉత్సాహంగా ఘనంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు రాఖీ పండుగ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం స్కూల్ ఆవరణలో విద్యార్థులు అందరూ కలిసి ఒకరికి ఒకరు మణికట్టుకు పవిత్రమైన రాఖీని విద్యార్థులు కట్టుకున్నారు. రక్షాబంధన్ అనగానే మనకు గుర్తొచ్చేది.అన్నదమ్ములు అక్క చెల్లెల మధ్య ఉండే పవిత్రమైన అనురాగ బంధం అని ఆ బంధం లాగే ఈ విద్యార్థులు కూడా అలాగే కలిసి ఉండాలని ప్రధానోపాధ్యాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఘనంగా జరుపుకున్నారు.

## బ్రహ్మోత్సవాలకు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయబుస్తాబు.

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

భక్తుల పాలిట కొంగుబంగారంగా ప్రసిద్ధి చెందిన మండలంలోని కుర్మపల్లి గ్రామంలో 136 సంవత్సరాల క్రితం కొలువుతీరిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో వివిధ రకాల పూలతో ఎంతో సుందరంగా అలంకరించారు. అదేవిధంగా శ్రావణమాసాన్ని పురస్కరించుకుని గ్రామంలో జాతర, బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు దేవస్థాన కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. ఆలయంలో కొలువుతీరిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి , శ్రీ కాళికా దేవి అమ్మవార్లకు నేడు ప్రత్యేకంగా పూజలు నిర్వహించనున్నారు.

29వ తేదీన శనివారం ఉదయం యజ్ఞాలు, అనంతరం స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలు జరగనున్నాయి.30వ తేదీన ఆదివారం ఉదయం వివిధ రకాల పూజలు, అమ్మవారి ఘటాల అలంకరణ,



అమ్మవారికి ఒడి బియ్యం వేడుకలను ఉదయం 11.00 గంటలకు నిర్వహించనున్నారు.సాయంత్రం 6.00గంటలకుబోనాలకార్యక్రమాలునిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 31వ తేదీన సోమవారం సాయంత్రం 4.00 గంటలకు బోనాల ఊరేగింపు, రాత్రి 7.00 గంటలకు రంగుల వేడుకలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీన శ్రీ ఈశ్వరీమాత పవళింపు సేవను నిర్వహించనున్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాటు సిద్ధం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ముంజంపల్లి విద్యాధరా చారి తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు ఎంతో సహకరించడం అభినందనయమన్నారు. ఉత్సవాల్లో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన రుద్రవరం గ్రామ నాయకుడు షేక్ కరీంభాష

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

మండలం కేంద్రం అయ్యిన రుద్రవరం గ్రామంలో చీన 340జ ఒక వైపు సర్వీసు రోడ్ అసంపూర్తిగా ఉండడం వలన గ్రామ ప్రజలకు రాక పోకలకు ఇబ్బందులు పడుతున్నారు అని, సర్వీసు రోడ్ సమస్య పరిష్కారం అయ్యేవరకు చీన 340జ కి సురక్షితమైన, భద్రత ప్రమాణాలతో ఎం ఈ డి ఐఏ ఎన్ ఓపెనింగ్ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని గౌరవ నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజా కుమారి గారిని మరియు నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ గిత్త జయసూర్య గారిని పాములపాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో వినతిపత్రం ఇచ్చి కోరిన రుద్రవరం తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల తెలుగు యువత షేక్ కరీంబాష, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కో కన్వీనర్ల నియామకం

## జవహర్‌నగర్, చంద్రపురి కాలనీ డివిజన్లకు నూతన కమిటీలు

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

రాబోయే గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని జవహర్‌నగర్, చంద్రపురి కాలనీ డివిజన్ల పరిధిలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కో కన్వీనర్లను నియమించారు. శుక్రవారం సాయంత్రం మహంకాళి ఆలయ ప్రాంగణంలో జిల్లా సీనియర్ నాయకులు రజినీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. డివిజన్ కన్వీనర్లు దొంతమల్ల రాంబాబు, అరుణ్ యాదవ్ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో నూతన కమిటీ సభ్యులను ప్రకటించారు.

జవహర్‌నగర్ డివిజన్ కో కన్వీనర్లుగా శ్రీను, గౌతమ్, నవీన్ కుమార్ యాదవ్లను, చంద్రపురి కాలనీ డివిజన్



కో కన్వీనర్లుగా శివ కేశవ్, మహేష్ గౌడ్, బాలు గౌడ్, మహేందర్లను జిల్లా సీనియర్ నాయకులు రజినీకాంత్ నియమించారు.అదేవిధంగా రెండు డివిజన్లకు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కార్తీక్ రెడ్డి, బసవేశ్వర్, హేమంత్, కిరణ్, విష్ణు, శ్రీకాంత్, రమేష్, ఆశిష్, అనుపమ్, సత్యం, సాయిలను నియమించారు.

ఈ సందర్భంగా రజినీకాంత్ మాట్లాడుతూ.. రాబోయే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సమితి సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెండు డివిజన్లను కలుపుకుని ప్రభుత్వ అధికారులు, పోలీసు, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించాలని సభ్యులందరూ నిర్ణయించారని తెలిపారు. త్వరలో సమావేశ తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు.

## తొర్రూరు డివిజన్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు.వెల్లివిరిసిన ప్రేమానురాగాలు..

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

డివిజన్ కేంద్రంతో సహా డివిజన్ పరిధిలోని పలు మండలాలు గ్రామాల్లో శుక్రవారం నాడు రక్షాబంధన్ పర్వదిన వేడుకలను ప్రజలు సంప్రదాయబద్ధంగా, అత్యంత ఆనందోత్సాహాలతో, ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రతీకైన రాఖీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం నాడు డివిజన్ వ్యాప్తంగా ప్రతి ఇంట్లో పండుగ వాతావరణంతో కూడిన ఆనందోత్సాహాలు, ప్రేమానురాగాలు వెల్లివిరిసాయి. రాఖీ పండుగ సందర్భంగా శుక్రవారం తెల్లవారుజాము నుండే అక్క చెల్లెల్లు తమ సోదరులకు రాఖీలు కట్టి వారు ఆయురారోగ్యాలతో , అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాదాలు అందజేశారు. రాఖీ పండుగ సందర్భంగా తమ తమ సోదరులకు రాఖీలు కట్టి వారు కలకాలం తమకు రక్షగా ఉండాలని ఆడపడుచులు ఆకాంక్షించారు.తమకు రాఖీలు కట్టిన సోదరీమణులకు సోదరులు తమ శక్తి మేరకు బహుమతులు, కానుకలు అందజేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కలకాలం వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు .

రాఖీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో రాఖీలు అమ్మే దుకాణాలు వినియోగదారులతో సందడిగా కనిపించాయి. అదేవిధంగా మిఠాయి దుకాణాలు కూడా పెద్ద ఎత్తున వినియోగదారులతో కళకళలాడాయి. రాఖీలు కట్టి తమ సోదరులకు మంగళహారతులు ఇచ్చి సోదరీమణులు రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పండుగ రోజున



తమ తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు తమ గ్రామాలకు వెళ్లేందుకు వచ్చిన మహిళా ప్రయాణికులతో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్, పరిసర ప్రాంతాలు ఎంతో సందడిగా కనిపించాయి.

## రాఖి పౌర్ణమి సందర్భంగా జగిత్యాల జనసేన పార్టీ కార్యాలయంలో వీర మహిళల ఆధ్వర్యంలో రాఖి వేడుకలు మహిళలకు చీరలు

## బహుకరించిన -జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ బెక్కంజనార్ధన్

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

జగిత్యాల జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం వీర మహిళల ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ జగిత్యాల జిల్లా సీనియర్ నాయకులు బెక్కం జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీర మహిళలు పార్టీ నాయకులు, కార్యకర్తలకు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పౌర్ణమి ప్రేమ, ఆత్మీయత, సోదరభావానికి ప్రతీక అని బెక్కం జనార్ధన్ అన్నారు. జనసేనలో వీర మహిళలు పార్టీ బలోపేతానికి, సేవా కార్యక్రమాలకు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలకు గౌరవం,



భద్రత కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా బెక్కం జనార్ధన్ ఆధ్వర్యంలో వీర మహిళలకు చీరలు బహుకరిశీచి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా వీర మహిళలకు ఆత్మీయతతో చీరలు అందించడం



సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు బొమ్మిడి పావని, మాధ ప్రత్యుష, రజిని, విమల, సుజాత, గట్ల శ్రీకర్, గాజుల వినీత్, జైపాల్ రెడ్డి, బెక్కం ప్రవీణ్, కనికుంట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ జన్మదిన వేడుకలు – శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ శ్రేణులు

ట్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

ముధోల్ నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకుడు, భారతీయ జనతా పార్టీ, శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ జన్మదిన వేడుకలు భైంసా నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. నియోజకవర్గం నలుమూలల నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ భైంసా నగర యువ నాయకులు, యువతలో ఎంతో గుర్తింపు తెచ్చుకున్న కాసరోల్ల ప్రవీణ్ కుమార్ తన అనుచరగణంతో కలిసి ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేశారుఈ సందర్భంగా కాసరోల్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...ముధోల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన



నాయకుడు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ని కొనియాడారు. నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం, రైతుల అభ్యున్నతి కోసం ఆయన ఎల్లప్పుడూ పాటుపడుతున్నారని తెలిపారు. బీజేపీ పార్టీ బలోపేతం కోసం ఆయన అందిస్తున్న సేవలు మరువలేనివని పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భైంసా మున్సిపల్ చైర్మన్. తుమ్మల దత్తాత్రి , 8వ వార్డు కౌన్సిలర్ చెర్ల సుభాష్ , మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ తోట లింగురాం , భైంసా నగర ఉపాధ్యక్షులు చొప్పరి వెంకటేష్ , సీనియర్ నాయకులు భీమా శంకర్, బండారి దిలీప్, మాణిక్ దగ్గే, కార్తిక్, తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

త్రినెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శనివారం,ఆగస్టు ,29, 2026

www.trinetnews.com

## రైస్ మిల్లుల్లో రూ.19 కోట్లకు పైగా ధాన్యం మాయం.. నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు!



త్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండలం శ్రీరాములపల్లి పరిధిలోని పలు రైస్ మిల్లుల్లో ప్రభుత్వ ధాన్యం పెద్దఎత్తున అన్యాక్రాంతమైన వైనం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైస్ మిల్లుల్లో భద్రపరచాల్సిన కోట్ల విలువైన సీఎంఆర్ (కస్టమ్ మిల్‌్డ రైస్) ధాన్యం లెక్కల్లో భారీ తేడాలు వచ్చి మాయమైనట్లు అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించారు.

ఈ తనిఖీల్లో భాగంగా హరిహర అగ్రి ఇండస్ట్రీస్‌లో రూ. 14.76 కోట్లు, అలాగే అమృత అగ్రి ఇండస్ట్రీస్‌లో రూ. 5.02 కోట్ల విలువైన ధాన్యం నిల్వలు తక్కువగా ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు.

ఈ రెండు మిల్లులను కలిపి మొత్తంగా రూ. 19 కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ ధాన్యం పక్కదారి పట్టినట్లు సమగ్ర విచారణలో స్పష్టమైంది.

ప్రభుత్వానికి సకాలంలో అందజేయాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని అక్రమంగా దారి మళ్లించి, ప్రజాధనానికి నష్టం చేకూర్చిన సంబంధిత మిల్లుల నిర్వాహకులపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటూ క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

## నీళ్ల లేని బావిలో అదుపుతప్పి పడిన కారు.. ప్రమాదవశాత్తూ వృద్ధురాలు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు!

త్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మంగలపల్లి శివారు ప్రాంతంలో అత్యంత విషాదకరమైన రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.

ప్రయాణికులతో వెళ్తున్న ఒక కారు అకస్మాత్తుగా అదుపుతప్పి, రోడ్డు పక్కన ఉన్న నీళ్లు లేని లోతైన బావిలో అడుగుకు పడిపోయింది.

ఈ అనూహ్య ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఒక వృద్ధురాలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఆమెతో పాటు ఉన్న మరో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి.

ఈ దుర్ఘటనకు గురైన బాధితులంతా కరీంనగర్ జిల్లా బొమ్మలు ప్రాంతానికి చెందినవారిగా స్థానికులు, అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, తీవ్రంగా గాయపడిన



క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం తక్షణమే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, కారు అదుపుతప్పడానికి గల అసలు కారణాలపై దర్యాప్తు ముమ్మరం చేశారు.

## నేపాల్‌లో గల్లంతైన 100 మంది భారతీయుల ఆచూకీ లభ్యం



త్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

నేపాల్‌లో ఇటీవల కాలంలో సంభవించిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు మరియు కొండచరియలు విరిగిపడిన ప్రమాదాల కారణంగా గల్లంతైన 100 మంది భారతీయుల ఆచూకీ ఎట్టకేలకు లభ్యమైంది.ఈ విపత్తులో గల్లంతైన భారతీయ పర్యాటకులు, ప్రయాణికులంతా క్షేమంగా సురక్షిత ప్రాంతాల్లో ఉన్నట్లు తాజాగా సమాచారం అందడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.స్థానిక అధికార యంత్రాంగం మరియు రంగంలోకి దిగిన ప్రత్యేక రక్షణ బృందాలు ముమ్మరంగా గాలించి, ఆయా ప్రాంతాల్లో తలదాచుకున్న భారతీయులను సురక్షితంగా గుర్తించి రక్షించాయి.ఇదే సహాయక చర్యల్లో భాగంగా మరో 25 మంది చైనా దేశానికి చెందిన కార్మికుల ఆచూకీ కూడా లభ్యమైనట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

ప్రస్తుతం అక్కడ రక్షణ మరియు సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతుండగా, ప్రమాదంలో ఇంకా ఎవరైనా గల్లంతయ్యారా అనే కోణంలో అధికారులు ముమ్మరంగా గాలింపు చర్యలు సాగిస్తున్నారు.

## జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ అధ్యక్షుడిగా వాసుమల్ల గౌతం

త్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026



మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ అధ్యక్షుడిగా వాసు మల్ల గౌతమ్ ను తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేతుల మీదుగా శు క్రవారం నియామక పత్రమును అందుకున్నారు. ఈ సందర్భంగా పిల్లి సుధాకర్ మాట్లాడుతూ జాతీయ జాతీయ మాల మహానాడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తో 1350 కిలోమీటర్లు, వాసుముల్ల గౌతం పాదయాత్ర చేయడం, ఈ పాదయాత్రలో గౌతమ్ యొక్క ఉదార స్వభావమును, కష్టపడే తత్వమును గమనించిన, రాష్ట్ర అధ్యక్షులు ఈ పదవికి అన్ని విధములుగా పనిచేస్తాడని గమనించి, గౌతమ్ లో నియమించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా వాసుమల్ల గౌతం మాట్లాడుతూ మాలల ఐక్యతకు, అభివృద్ధికి పాటుపడతానని రాష్ట్ర కమిటీ ఎటువంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చినా, నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, జిల్లా అధ్యక్షులు తోట మల్ల రమణమూర్తి, సెనగ వెంకటేశ్వర్లు, గుర్రం వెంకటరత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్, ఏడెల్లి గణపతి, పెంకి శ్రీనివాసరావు, వల్ల మల్ల వెంకటరత్నం, గడిదేసి ప్రభాకర్, శనగ రామ్ చందర్, హరీష్, కూరపాటి దాస్, శెట్టి కమలాకర్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇంట రాఖీ పౌర్ణమి వేడుకలు.. రాఖీ కట్టిన మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత.



త్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నమధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత జిల్లా కాంగ్రెస్ నేత వేమీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి రాఖి కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ఈ సందర్భంగా రక్షాబంధన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తమ ఇంటికి వచ్చిన మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాతకు ఆత్మీయ స్వాగతం పలికిన వేమిరెడ్డి కుటుంబ సభ్యులు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేమిరెడ్డి లక్ష్మి తులసి, కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం , కరివేద సుధాకర్, సూర్యదేవర కోటేశ్వరరావు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సిబ్బంది కొరతతో అనారోగ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి.. బనిగండ్లపాడు పీహెచ్‌సీలో సౌకర్యాలు కల్పించాలి: సీపీఎం

త్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026



భట్టి ఇలాకాలో బాధలు పడుతున్న రోగులు,సిబ్బంది కొరతతో కునారిల్లుతున్న దావా ఖానా,పి హెచ్ సి లకు గత మూడేళ్ల నుండి నిధులు కొరత,ఆసుపత్రికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలి,సిపిఎం పార్టీ బృందం సర్వే,

30 పడకల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి వైద్య సౌకర్యాలు లేక సిబ్బంది కొరతతో ఆరోగ్య కేంద్రశీ అనారోగ్యంతో కునారిల్లుతుందని రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బాగు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు డిమాండ్ చేశారు.

ఎరుపాలెం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సర్వే నిర్వహించగా సర్వేలో అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయన్నారు.

అనంతరం రోగులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ వైద్యాధికారి ప్రశాంత్ ను కలిసి సిబ్బంది కొరత హాస్పిటల్ లో గల సౌకర్యాలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ ఎంబిబిఎస్ జనరల్ డాక్టర్ లు 24 గంటలు మూడు షిఫ్ట ల వారీగా డ్యూటీలో విధులు నిర్వహించాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. 31 గ్రామపంచాయతీలు 50వేల పైచిలుకు జనాభా కలిగిన అతి పెద్ద మండలానికి ఒకే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉందని అన్నారు. ఆంధ్రాకు సరిహద్దు అయిన గ్రామాల నుండి ఆరోగ్య కేంద్రానికి రావాలంటే సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని అన్నారు.

ఐదుగురు డాక్టర్లు పనిచేయాల్సి ఉండగా ఇద్దరు వైద్యులు మాత్రమే సేవలు అందిస్తున్నారని ప్రజా వైద్యం కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఫార్మసిస్ట్,లాబ్ టెక్నీషియన్స్,స్టాప్ నర్సులు, హెడ్ నర్సులు, హెల్త్ అసిస్టెంట్స్, ఎం ఎల్ హెచ్ పి లు గణనీయంగా సిబ్బంది కొరత ఉందని వీరు కూడా డిప్యూటేషన్ మీద పనిచేస్తున్నారన్నారు.

మండల వ్యాప్తంగా తొమ్మిది సబ్ సెంటర్లు ఉండగా 9 మంది ఏఎన్ఎం లకు గాను ప్రస్తుతం నలుగురు మాత్రమే పనిచేస్తున్నారు.

మండలంలో 9 సెకండ్ ఏఎన్ఎం లను నియమించకపోవడంతో భట్టి ఇలాకాలో రోగులకు సరైన వైద్యం అందక వైద్య సిబ్బంది లేక విజయవాడ ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజలు సంపాదించిన సగం ధనాన్ని వ్యయం చేస్తున్నారని విమర్శించారు.

ఉపముఖ్యమంత్రిగా ఉండి తన నియోజకవర్గం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్లు ఇతర సిబ్బందిని హాస్పటల్ కు కావలసిన పరికరాలను సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో భట్టి నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ లేదని విమర్శించారు. సంవత్సరాల తరబడి సిబ్బందిని భర్తీ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రులను గాలికి వదిలేశారని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిని ఇతర ప్రాంతాలకి పంపి ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. రోగులకు కావాల్సిన మందులను అందించలేకపోతున్నారని ఇన్సులిన్ కూడా అందుబాటులో ఉండటం లేదని ప్రైవేట్ మెడికల్ షాపులపైనే ఆధారపడాల్సి వస్తుందని రోగులు తెలియజేసినట్లు చెప్పారు.

రోగుల వ్యాధుల నిర్ధారణ పరిచే రక్త పరీక్ష పరికరాలు లేబోరేటరీ లేక,ఇక్కడి నుండి రక్త నమూనాల ను జిల్లా ఆసుపత్రి కు పంపిస్తే జిల్లా ఆస్పటల్ నుండి రక్త నమూనాల డేటాను సరైన సమయంలో పంపించకుండా రోగుల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారని దుయ్యబట్టారు. దీని వలన రోగులు ప్రైవేట్ హాస్పటల్ కి వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారని ఆవేదన చెందారు. 30 పడకల ఆసుపత్రి శిధిలావస్థకు చేరుకున్నాక తాత్కాలికంగా ఆయుష్మాన్ భవనంలోకి మార్చి మండల ప్రజలందరికీ వైద్య సేవలు అందిస్తున్నారని.పాత బిల్డింగ్ లో ఉన్నా ఇక్యుమెంట్స్ పరికరాలను ఉన్న సిబ్బందికి హ్యాండ్ వర్క్ చేయలేదని, ఆ పరికరాలను ఉపయోగించుకోలేక పోతున్నారని వెంటనే హ్యాండ్ వర్క్ చేసి ఉపయోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు.హాస్పిటల్ లో తాత్కాలిక ఖర్చుల నిమిత్తం గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకుండా కోత పెట్టారని,అట్టి ఖర్చులను వైద్యాధికారుల సొంత డబ్బులు పెడుతున్నారని విమర్శించారు.

ఆసుపత్రి చుట్టు పరిశుభ్రత దయానికంగా ఉందనన్నారు. సమస్యల వలయంగా మారిన హాస్పిటలను అనారోగ్యంతో కునారిల్లుతున్న దవాఖానాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బాగు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సర్వే కార్యక్రమంలో వృత్తి సంఘం జిల్లా నాయకులు గౌరాజు రాములు,షేక్ లలా సాహెబ్,దూదిగం బసవయ్య,నా గులవంచ వెంకట రామయ్య,బేతి శ్రీనివాసరావు,షేక్ మదార్ సాహెబ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడు అయూబ్ ను సన్మానించిన మత పెద్దలు.





త్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి లోని లేబర్ కాలనీ మస్జిద్-ఏ-ఫలాహ్ వక్ఫ్ బోర్డులో నమోదు కావడంలో ప్రత్యేక కృషి చేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ను మత పెద్దలు, ముస్లిం సోదరులు, కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

మస్జిద్-ఏ-ఫలాహ్ వక్ఫ్ బోర్డులో నమోదు కావడానికి అవసరమైన ప్రక్రియలో ప్రత్యేక చొరవ తీసుకుని, తనవంతు సహకారం అందించినందుకు మత పెద్దలు, ముస్లిం సోదరులు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా మసీదు అభివృద్ధి, ముస్లిం సమాజ సంక్షేమానికి భవిష్యత్తులోనూ సహకారం అందించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో మత పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి



త్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

దండేపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల సంస్కరణ సభ ఘనంగా జరిగింది

పెరుక రాజేశం అధ్యక్షత జరిగిన ఈ సభలో ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కనికరపు అశోక్ హాజరయ్యారు

ఈ సందర్భంగా కనికరపు అశోక్ మాట్లాడుతూ 2000 సంవత్సరంలో బషీరాబాగ్ లో విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కామ్రేడ్ బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి అమరులైనారు . ప్రజలందరూ పాల్గొనడం వల్ల విద్యుత్ సంస్కరణలు ఆపగలిగారు. అదే స్ఫూర్తితో 2021లో విద్యుత్ సవరణ చట్టం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తే ఢిల్లీలో రైతులు,కార్మికులు సంవత్సరం పోరాటం చేయడం వల్ల ఆపగలిగారు. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దొడ్డదారులో అమలు చేస్తూ, రాష్ట్రాల మీద ఒత్తిడి చేస్తున్నారు, కొన్ని రాష్ట్రాలు బలమైన ఉద్యమాలు చేస్తున్నాయి, తెలంగాణలో విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో రైతులు,కార్మికులు విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది.. అన్నారు.

ఈ కార్యక్రమంలో రేణుక, శిరీష, రాము, పున్నాభాయ్, చిన్నక్క, సుజాత, రాజ్యలక్ష్మి లలిత తదితరులు పాల్గొన్నారు

## పన్ను ఎగవేతదారులపై నిఘా.. మధిరలో వ్యాపార లావాదేవీలపై అధికారుల కన్ను!

త్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

మధిర ప్రాంతం నుండి ప్రభుత్వానికి ఆదాయం తగ్గడాన్ని గమనించిన అధికారులు గత మూడు రోజులుగా మధిర పరిసర ప్రాంతాలలో రియల్ఎస్టేట్,కన్స్ట్రక్షన్,కాంట్రాక్టర్లు,హాస్పిటల్స్,మిర్చి,ఆయిల్ మరియు పెట్రోలియం ప్రొడక్ట్స్

పైన తెలిపిన ట్రేడ్స్ నిర్వహణ చేస్తున్న వ్యాపారస్తుల ఆర్థిక లావాదేవీలపై నిఘా పెట్టినట్లుగా సమాచారం.గత పది సంవత్సరాల్లో అత్యధికంగా ఆర్థికంగా సంపాదించి పన్ను చెల్లింపులకు గండి కొడుతున్న వ్యాపారస్తులను గుర్తించినట్లుగా సమాచారం. ఆదాయ పన్ను శాఖవారా జీఎస్టీ అధికారులా విజిలెన్స్ అధికారులా ఎన్ఫోర్స్మెంట్ అధికారులా డ్రగ్ అధికారులా.క్వాలిటీ కంట్రోల్ అధికారులు అనే విషయం తెలియాల్సి ఉంది.

## బోనకల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మాగి ముఖేష్ ఏకగ్రీవ ఎన్నిక.



త్రై నెట్ న్యూస్। 28,ఆగస్టు 2026

బోనకల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా చోప్పకట్లపాలెం గ్రామానికి చెందిన మాగి ముఖేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యువతలో ఉన్న విశేష ఆదరణ, చురుకైన పాత్రే ఆయన ఎన్నికకు ప్రధాన కారణమైంది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎంఎస్పి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ కందికట్ల విజయ్ మాదిగ, ఎంఎస్పి మాజీ అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య మాదిగ, ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు, మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ కూరపాటి సునీల్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీ ఎన్నికను పర్యవేక్షించారు.

బోనకల్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం

1)మండల అధ్యక్షుడు: మాగి ముఖేష్ మాదిగ

2)అధికార ప్రతినిధి: మంద వినోద్ మాదిగ

3)ప్రధాన కార్యదర్శులు: మర్రికంటి గంగాధర్ మాదిగ, 4)మధు మాదిగ

5)ఉపాధ్యక్షులు: చిలక రవికుమార్ మాదిగ, పవన్ కుమార్ మాదిగ

6)కోశాధికారి: మర్రి కిరణ్ కుమార్ మాదిగ

8)కార్యదర్శులు: డేవిడ్ రాజ్ మాదిగ, యంగల నాగరాజ్ మాదిగ, తోటపల్లి సతీష్ మాదిగ మందకృష్ణ మాదిగకు ముఖేష్ కృతజ్ఞతలు తనపై నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు, సహకరించిన జిల్లా నాయకులకు నూతన అధ్యక్షుడు మాగి ముఖేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో మాదిగ సామాజికవర్గ హక్కుల పోరాటానికి, పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ, ఖమ్మం జిల్లా నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ,బోనకల్ మాజీ మండల అధ్యక్షుడు బలవంతపు నరసింహారావు మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిషి రాథోడ్ రామావత్ ఆల్‌రౌండ్ ప్రదర్శన.. హీరాధి సీసీ ఘన విజయం




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 28:**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా సన్‌గ్రేస్ సీసీ, హీరాధి సీసీ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది.రిషి రాథోడ్ రామావత్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో హీరాధి సీసీ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న సన్‌గ్రేస్ సీసీ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసింది. హీరాధి సీసీ బౌలర్ రిషి రాథోడ్ రామావత్ 55 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు.212 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన హీరాధి సీసీ 45 ఓవర్లలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది.రిషి రాథోడ్ రామావత్ 134 బంతుల్లో 14 ఫోర్లతో 101 పరుగులు చేసి అద్భుత సెంచరీ సాధించాడు. శివ ఆదిత్య దాస్ గుప్తా 58 బంతుల్లో 4 ఫోర్లతో 38 పరుగులు చేయగా, కెప్టెన్ అక్షజ్ గౌడి 52 బంతుల్లో 4 ఫోర్లతో 42 పరుగులు చేశాడు.
హీరాధి క్రికెట్ క్లబ్ కార్యదర్శి శ్రీ మహేందర్ గౌడ్ జట్టు సమష్టి కృషితో విజయం సాధించినందుకు ఆటగాళ్లందరినీ అభినందించారు.

## వంశీ రెడ్డి, తనుష్ రాణింపు.. ధ్రువ్ ఎలెవన్ సీసీ ఘన విజయం

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 28:**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ధ్రువ్ ఎలెవన్ సీసీ, సికింద్రాబాద్ యూనియన్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది.
ఎం. వంశీ రెడ్డి, వి. తనుష్ అద్భుత బ్యాటింగ్‌తో రాణించడంతో ధ్రువ్ ఎలెవన్ సీసీ 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.తొలుత బ్యాటింగ్ చేసిన ధ్రువ్ ఎలెవన్ సీసీ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 316 పరుగులు చేసింది. ఎం. వంశీ రెడ్డి 91 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 121 పరుగులు చేయగా, వి. తనుష్ 113 బంతుల్లో 9 ఫోర్లతో 68 పరుగులు చేశాడు.317 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన సికింద్రాబాద్ యూనియన్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 265 పరుగులు మాత్రమే చేయగలిగింది. ధ్రువ్ ఎలెవన్ సీసీ బౌలర్ దీపక్ కుమార్ 10 ఓవర్లలో 54 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు.
ధ్రువ్ ఎలెవన్ సీసీ అధ్యక్షుడు ఎల్. మహేశ్వర్ రావు, కార్యదర్శి ఎల్. గంగాధర్ తిలక్ జట్టు సమష్టి స్ఫూర్తితో విజయం సాధించినందుకు క్రీడాకారులను అభినందించారు.

## వెన్నెముక సమస్యతో బాధ పడుతున్న పద్మమ్మ కు రూ. 5 లక్షల ఎల్.ఓ.సీ.సీఎం లేఖను రాజశేఖర్ రెడ్డి కిఅందజేసినడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 28:**
తీవ్రమైన వెన్నెముక సమస్యతో బాధపడుతూ నిమ్స్ లో చేరిన మహిళ చికిత్స కోసం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. ఐదు (5) లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి) ని పేషంట్ పద్మమ్మ కుమారుడు రాజశేఖర్ రెడ్డికి సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అందజేశారు.
శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో జరిగిన 251 సీఎం ప్రజావాణి కార్యక్రమానికి నారాయణపేట జిల్లా మద్దూరు మండలం పెద్రి పాడ్ గ్రామానికి చెందిన అన్నసారం పద్మమ్మ కుమారుడు రాజశేఖర్ రెడ్డి వచ్చి చిన్నారెడ్డి కి సమస్యను వివరించి ఎల్ఓసి ఇప్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. నిమ్స్ వైద్యులు ఇచ్చిన ఎస్టిమేషన్, రోగ వివరాలు అన్నీ కలిపి ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపగా ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తూ లెటర్ అఫ్ క్రెడిట్ ఇస్తూ సీఎం కార్యాలయం లేఖను నిమ్స్



డైరెక్టర్ కు డబ్బులు లేకుండా చికిత్స చేయాలని ఆదేశించారు. చికిత్స తర్వాత బిల్లులు సీఎం కార్యాలయానికి పంపాలని సూచించారు. ఇదంతా కొన్ని గంటల్లోనే చక చక జరిగిపోయింది. తమ సమస్యపై వెంటనే స్పందించి ఎల్ఓసి మంజూరు చేయించిన చిన్నారెడ్డి కి పద్మమ్మ కుటుంబం ధన్యవాదాలు తెలిపింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడువాలా జ్యోతి లక్సమన్





**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 28:**
రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి చెల్లెలిగా రాఖీ కట్టి రక్షాబంధన్ శు భాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఆనందంగా జరుపుకున్నారు.అంతకుముందు శ్రావణ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో అడువాల జ్యోతి ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.
ఈ సందర్భంగా అడువాల జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సంతోషం నెలకొనాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని కోరారు

## సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి మూల పురుషుడు ముక్త్యాలరాజా: కెసిపి ఫ్యాక్టరీ సీనియర్ జనరల్ మేనేజర్ వెంకటరమణ





**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 28:**
నాగార్జున సాగర్ లో ముక్త్యాలరాజా 54 వ వర్ధంతి విజయపురిసౌత్: నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి మూలపురుషుడు ముక్త్యాలరాజా అని మాచర్ల కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ సీనియర్ జనరల్ మేనేజర్ వెంకటరమణ అన్నారు.శు క్రవారం ముక్త్యాలరాజా 54 వ వర్ధంతి సందర్భంగా విజయపురిసౌత్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసిఘనంగానివాళులు అర్పించారు.సీనియర్ జనరల్ మేనేజర్ వెంకటరమణమాట్లాడుతూ ముక్తాల రాజా కృషి లేకపోతే సాగర్ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యం అయ్యేది కాదన్నారు.ఆనాడు ఖోస్లా కమీటి కి నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆవశ్యకతను తెలియజేసి ప్రాజెక్టు రూపకల్పనలో ముక్త్యాల రాజా చేసిన కృషి గర్వనీయం అన్నారు.నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఆనాటి దేశ ప్రధాని జవహర్ లాల్‌నెహ్రూపునాదిరాయిడిసెంబర్10 ,1955సంవత్సరంలోఏర్పాటుచేశారన్నారు.ఆలనాటిడ్యాం నిర్మాణానికి శ్రమించిన కార్మికులను మనం అందరంగుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఆనాడు బంజరు భూములుగా ఉన్న పొలాలు నేడు సిరులు పండిచే భూములుగా మారటానికి ముక్త్యాల రాజా చేసిన విశేష కృషేనని తెలిపారు.తన సొంత నిధులను వెచ్చించి ఖోస్లా కమిటీకి సాగర్ డ్యాం ప్లాన్,అడవిలో రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమం చేశారన్నారు.సర్ ఆర్థర్ కాటన్ చెప్పినట్లు నీరు ద్రవ రూపంలో ఉన్న బంగారము అనే సూక్తిని బలంగా నమ్మినవ్యక్తిముక్త్యాలరాజాఅనిఅన్నారు.
ఈకార్యక్రమంలోఆల్‌హెచ్ ఓడిలు,యూనియన్‌ప్రతినిధులు, ఉద్యోగులుపాల్గొన్నారు

## ఊపిరి ఉన్నంతవరకు అన్నాచెల్లెల అనుబంధమే ఈ రక్షాబంధన్ అని – జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 28:**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఇంటర్నేషనల్ వుమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడపు రాజమౌళి కి తన సోదరి రాఖీ కట్టి ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ అన్న చెల్లెల కంటే ఆస్తులు ఐశ్వర్యాలు అంతస్తులు తాత్కాలికమే కానీ చిన్నప్పటి నుంచి కలిసిమెలిసి పెరిగిన తోడబుట్టలా వారి జ్ఞాపకాలు స్థిరమైందని ఆడపు రాజమౌళి అన్నారు ప్రేమాభిమానాలే జీవితాంతము నిలిచే నిజమైన సంపదని ఒకే తొటలో పూసిన వేరువేరు పువ్వుల కలయికనే మన అక్క చెల్లెల తమ్ముళ్ల అనుబంధం అని ఊపిరి ఉన్నంతవరకు విడిపోని నిశ్శబ్దమైన ప్రేమానుబంధమని రాజమౌళి అన్నారు



ఎలాంటి పరిస్థితుల్లో ఒకరినొకరు సోదరా సోదరులను దూరం చేసుకోకూడదు అని సోదరుడి అండతో రాముడు గెలిచాడని తన సోదరుడిని దూరం చేసుకుని రావణుడు ఓటమిపాలయ్యాడని రాజమౌళి ఈ సందర్భంగా ఆయన అన్నారు అన్నదమ్ములు అక్క చెల్లెలు కాలం ఎటు తీసుకెళ్లిన ఒకరి ఎదుగుదలలో మరొకరు నిలబడటమే నిజమైన అనుబంధమని చిన్నపాటి చిలిపి అల్లర్లు ఆశ్చర్యపరిచే కానుకలు తోడబుట్టిన వారి నవ్వుల్లో జీవితానికి అసలైన సంతోషమని రాజమౌళి తెలిపారు గొడవలు ఎన్ని ఉన్నాఅమాయకమైనప్రేమేఅన్నాచెల్లెల అనుబంధాన్ని అమూల్యంగామార్చేదనిఇదే అన్నాచెల్లెల అనుబంధం అని సోదరుడు సమక్షంలో కొండంత ధైర్యం అని అమాయకమైన చిరునవ్వులే అన్నాచెల్లెల నిశ్శబ్ద ప్రేమకు నిదర్శమని అమ్మలాంటి మంచి స్నేహితురాలిలాంటితోడుఒకే రూపంలోలభిస్తేదానికంటే అదృష్టం జీవితము ఏదీ లేదని మన జీవితమే ధన్యం అని రాజమౌళి అన్నారు

## పాములపాడు ప్రత్యేక గ్రీవెన్సెస్ కు ప్రజల విశేష స్పందన:– ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 28:**
పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో "వన్ మంత్ వన్ కాన్స్టెన్సీ- ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మరియు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా లు నిర్వహించారు.నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త.జయసూర్య ఆధ్వర్యంలో పాములపాడు మరియు కొత్తపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మరియు జిల్లా అధికారులు అర్జీలను స్వీకరించి, ప్రజల సమస్యలను ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ లకు వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, రిటైర్డ్ గవర్నమెంట్ టీచర్ వై.దానమయ్య లు మేము గ్రామపంచాయతీలో చేపించిన పనులకు బిల్లులు ఇవ్వాలని గత సంవత్సర కాలం నుండి అధికారుల చుట్టూ తిరుగుతున్న ఇవ్వడంలేదని, వెంటనే బిల్లులు ఇవ్వాలని కోరుతూ, డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు కృష్ణరావుపేట నుండి మిటకందాల వరకు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద నాసిరకమైన రోడ్డు వేశారని పంచాయతీరాజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలి నేషనల్ హైవే ఎన్ హెచ్ 340 సి ఇరువైపులా ఉన్న రైతుల పొలాలకు రాస్తాలు ఏర్పాటు చేయాలని, మాల మహానాడు నాయకుడుకలబండి.బాలస్వామి గత 10సంవత్సరాల నుండి 2.80 సెంట్ల





భూమిని ఆన్లైన్ చేయాలని తిరుగుతున్న చేయడం లేదని, ఇప్పటికైనా త్వరగా చేయాలని, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు టి.షాజహాన్ బేగం కిడ్నీ, గుండె జబ్బుల రోగులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు త్వరగా పెన్షన్లు మంజూరు చేయాలని, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు, వైఎస్ఆర్సిపి రైతు విభాగం మండల అధ్యక్షుడు అంబయ్య, తదితర రైతులు పాములపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న లింగాల రాస్తా ఆశ్రమం నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు సిసి రోడ్డు వేయాలని, ఆర్టీసీ బస్సులు పాములపాడులో స్టేజి ఉన్నా కూడా నిలపకుండా పోతున్న డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం బాషా, నాయకులు రాచపూడి సురేష్ లు రుద్రవరం గ్రామం దగ్గర నేషనల్ హైవే 340సి కి ఇరువైపులా సర్వీస్ రోడ్డు వేయాలని, టిడిపి నాయకుడు మేకల జాన్ బాబు ఇస్కాల భవనాసి వాగుపై వంతెన నిర్మించాలని, మాల మహానాడు నాయకుడు నల్లమల అబ్రహం పాములపాడులో అంబేద్కర్ భవన్ కు బిల్డింగ్ మంజూరు చేయాలని, రెండు మండలాల రైతులు ఎక్కువగా భూ సమస్యలను త్వరగా పరిష్కారం చేయాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా లు మాట్లాడుతూ ప్రజలు అందించిన ప్రతి అర్జీని పరిశీలించి, సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయడంతో పాటు, వారి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో నంద్యాల డి ఎం హెచ్ ఓ వెంకటరమణ, ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ, డీఎస్పీ- ఆర్.రామాంజి నాయక్, ఐసిడిఎస్ సిడిపిఓ మంగవల్లి, సిఐలు ఎం.సురేష్ కుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, తహాసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎస్ఐలు పి.తిరుపాలు, ఓబులేసు, ఇన్చార్జి ఎంపీడీవో సులోచన, ఎంఈఓ బాలాజీ నాయక్, ఎస్ఓ తిరుపాలు, డిటి పఠాన్ బాబు, విబిజి రాంజీ ఏపీవోలు బి.జయంతి, విమలమ్మ, ఆర్ఐ డి.ఖాజాబి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, అర్జీదారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## దేవరకొండ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులుకేతావత్ భీల్యానాయక్.

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 28:**
దేవరకొండ పట్టణం లోని ఎంకెఆర్ క్రికెట్ మైదానంలో దేవరకొండ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆనందాన్ని కలిగిస్తాయని అన్నారుక్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత నాయకత్వ లక్షణాలను పెంపొదిస్తాయి అని క్రికెట్ లోనే ఆల్ రౌండ్ కాదు నిజ జీవితంలో



కూడా యువత ఆల్ రౌండ్ లాగా ఎదగాలని అన్నారు చదువులోనైనా, ఆటలోనైనా , ఉద్యోగం లోనైనా సాధన అవసరం అని అన్నారు. క్రీడాకారులు స్నేహపూర్వకమైన వాతావరణంలో ఉత్సాహంగా టోర్నమెంట్‌లో పాల్గొనివిజయవంతంచేయాలని తనతరుపున25000రుపాయలుమెదటీబహుమతి ఇస్తున్నట్లుప్రకటించారుఈ కార్యక్రమం లో కేతావత్ హరిలాల్ నాయక్ , యండి ఇలియాస్ పటేల్ , నిర్వాహకులు అఖిల్ , యండి పాషా, ముత్తాఫీ, ఉమర్ , నేనావత్ నాగార్జున నాయక్ , పెద్ది రాజు , చంటి , వినయ్ , సాయిరాం , ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

## పద్మారావు గౌడ్ నివాసంలో సందడిగా రాఖీ పండుగ

**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 28:**
సికింద్రాబాద్ : సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ నివాసంలో శుక్రవారం రక్షా బంధనం వేడుకలు సందడిగా జరిగాయి. మోండా మార్కెట్



లోని పద్మారావు గౌడ్ నివాసంలో ఆయన సోదరి శకుంతల రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రక్షా బంధనం సోదర సోదరీ మణుల మధ్య ప్రేమాభిమానాలకు దర్పణం పడుతుందని, విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు చాటాల్సి ఉందని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు రక్షా బంధనం శుభాకాంక్షలు తెలిపారు.
పద్మారావు గౌడ్ కుమారులు కిషోర్ కుమార్, కిరణ్ కుమార్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్ లకు వారి సోదరీమణులు మనీష, మౌనికలు రాఖీలు కట్టారు.



ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..



శనివారం,ఆగస్టు ,29, 2026
www.trinetnews.com

## ఘనంగా అజీజ్ జన్మదిన వేడుకలు




**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్, ఆగస్ట్ 28 :** ప్రముఖ గాయకుడు అజీజ్ జన్మదిన వేడుకలు సందర్భంగా 'అజీజ్ ఔర్ అవాజ్' పేరిట సినీ సంగీత విభావరి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళా సుబ్బారావు కళా వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## అలరించిన 'సుస్వరాభిషేకం-9' సంగీత విభావరి




**హైదరాబాద్, చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 28 :** ప్రముఖ సంస్కృతిక సంస్థ 'ఆర్కే మెలోడీస్' ఆధ్వర్యంలో 'సుమం ప్రతి సుమం సుమం' పేరిట 'సుస్వరాభిషేకం-9' తెలుగు - హిందీ పాటల సంగీత విభావరి ?చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ, కళా లలిత కళావేదిక వేదికలో నిర్వహించారు. సంస్థ ఫౌండర్, ప్రెసిడెంట్ రామడుగు కృష్ణ ప్రసాద్ నిర్వహణలో గాయనీ, గాయకులు ఆలపించిన మధురమైన గీతాలు అలరించాయి.

## ఘనంగా రాఖి పండుగ వేడుకలు




**హైదరాబాద్,చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 28 :** అన్నాచెల్లెళ్లు, తోబుట్టువుల మధ్య ఉన్న పవిత్ర ప్రేమకు, బంధానికి చిహ్నంగా జరుపుకునే అతి ముఖ్యమైన హిందూ పండుగ రక్షాబంధన్ రాఖీ పండుగ శ్రావణ మాసంలో పౌర్ణమి రోజున సోదరి తన అన్నయ్య కు, తమ్ముడి చేతికి రక్షా సూత్రం (రాఖీ) కట్టి, అతనికి ఆయురారోగ్యాలు, అదృష్టం కలగాలని కోరుకుంటారు . అంబర్ పేట్ నియోజకవర్గంలోని రాఖీ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సోదరులకు రాఖీలు కట్టి స్వీట్ లను తినిపించి ఆశీర్వాదం తీసుకున్నారు.

## అన్నాచెల్లెళ్లు అనుబంధానికి ప్రతీక రాఖి





**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 28 :** అన్నాచెల్లెళ్లు అనుబంధానికి ప్రతీక రాఖి అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. రాఖి పండుగ సందర్భంగా బిఆర్ఎస్ ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ వైస్ ప్రెసిడెంట్ , మహిళ నాయకురాలు గొంగిండి సంతోషి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్లు, తోబుట్టువుల మధ్య ఉన్న పవిత్ర ప్రేమకు, బంధానికి చిహ్నంగా జరుపుకునే అతి ముఖ్యమైన హిందూ పండుగ రక్షాబంధన్ రాఖీ పండుగ అని పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కు పలువురు మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రావణ మాసంలో పౌర్ణమి రోజున సోదరి తన అన్నయ్య కు, తమ్ముడి చేతికి రక్షా సూత్రం (రాఖీ) కట్టి, అతనికి ఆయురారోగ్యాలు, అదృష్టం కలగాలని కోరుకుంటారని తెలిపారు.







## రవీంద్రభారతిలో ఘనంగా 4వ 'నృత్యనాగ'






**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 28:** సింగిడి కల్చరల్ ఆర్గనైజేషన్, హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో, నాగ్‌పూర్‌లోని సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ సహకారంతో 4వ 'నృత్యనాగ' కార్యక్రమాన్ని రవీంద్రభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రీలంకకు చెందిన రంగిక నానాయకర, శ్రీ రంగాభి కళా మందిర్ కళాకారులు శ్రీలంక సంప్రదాయ జానపద నృత్యాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అనంతరం మధ్యప్రదేశ్‌కు చెందిన కళాకారులు నోర్టా, బధాయి జానపద నృత్యాలు, మహారాష్ట్ర కళాకారులు ఢోల్ తాషా ప్రదర్శనలతో అలరించారు. కోల్‌కతాకు చెందిన యాజ్ఞసేని సర్కార్ ఒడిస్సీ నృత్యాన్ని, మౌమితా పాల్ మోహినీయాట్టం నృత్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ, తెలంగాణ ప్రభుత్వ క్రీడా సలహాదారు, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి హాజరయ్యారు.

గౌరవ అతిథులుగా తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్, రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన సుధీర్ ఐఆర్‌టీఎస్, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నమోజు బాలాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజనా రాజపక్స మెమోరియల్ అవార్డులు, 'నృత్యనాగ' అవార్డులను ప్రముఖులకు ప్రదానం చేశారు

## డా. గుళ్ల సూర్యప్రకాశ్ కు జీవిత సాఫల్య పురస్కారం








**హైదరాబాద్,చిక్కడపల్లి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 28 :** సినీ విజ్ఞాన విశారద ఎస్.వి. రామారావు 87వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆయన తల్లిదండ్రులు చంద్రమౌళేశ్వరరావు కామేశ్వరమ్మ జ్ఞాపకార్థంసీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా. గుళ్ల సూర్యప్రకాశ్ కు జీవిత సాఫల్య పురస్కారం ప్రధానోత్సవ కార్యక్రమం కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎఎస్ (రి), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు డాక్టర్ కెవి.రమణ చారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు

.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్డియాలజిస్ట్ డా. గుళ్ల సూర్యప్రకాశ్ తన దగ్గరికి వచ్చే బాధితులకు ధైర్యాన్ని చెప్పి ప్రాణాలను కాపాడారని పేర్కొన్నారు. ఆయన వైద్యరంగంలో అందిస్తున్న సేవలు మరువలేనివని కొనియాడారు. ఎస్.వి. రామారావు సినీ, కళా రంగంలో అనేక సేవలు చేశారని పేర్కొన్నారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రముఖ రంగస్థల, సీరియల్, టి.వి. నటులు, దర్శకులు డా. ఎస్.బి. కిశోర్ (చంద్రపూర్), నామాల మూర్తి (వైవిఎస్ మూర్తి)కి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కిన్నెర సంస్థ కార్యదర్శి మద్దాలి రఘురామ్ స్వాగతోపన్యాసం చేసినకార్యక్రమంలోపూర్వమంత్రి, శాసనసభ్యులు, మండలి బుద్ధ ప్రసాద్, ప్రముఖ సాహితీవేత్త డా. పాలకుర్తి మధుసూదనరావు, ప్రముఖ సినీ నటుడు సుబ్బరాయ శర్మ, యువ కళావాహిని అధ్యక్షుడు లంకా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు గీతాలయ ఆర్ట్స్ సమర్పణలో "అక్కినేని ఆణిముత్యాలు" పేరిట గాయని గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

### కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ కు రాఖీలు కట్టిన సోదరీమణులు





**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 28:** సోదర, సోదరీమణుల పవిత్ర అనుబంధానికి ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ నివాసంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీనివాస వర్మ సోదరీమణులు కలిదిండి అన్నపూర్ణ దేవి, వేగేశ్న జ్యోతి లక్ష్మి, మంతెన నాగ శిరోమణి, నడింపల్లి హిమబిందు, ముదునూరి వాసవి సంప్రదాయబద్ధంగా ఆయనకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించారు. అనంతరం శ్రీనివాస వర్మ సోదరీమణులకు నూతన వస్త్రాలను బహూకరించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస వర్మ మాట్లాడుతూ పవిత్రమైన రాఖీ పౌర్ణమి రోజున సోదరీమణుల ప్రేమాభిమానాలను అందుకోవడం, వారి ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సోదర,సోదరీమణుల మధ్య ప్రేమ, నమ్మకం, ఆప్యాయతలకు రక్షాబంధన్ ప్రతీక అని, కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు సమాజంలో పరస్పర గౌరవం, సోదరభావాన్ని పెంపొందించుకోవాలని శ్రీనివాస వర్మ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి అయినంపూడి శ్రీదేవి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సత్యవతి, బీజేపీ ఆకివీడు మండల అధ్యక్షురాలు నాగమణి, రమాదేవి, నూనె రాధా తోపాటు పలువురు మహిళలు కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి రాఖీ పౌర్ణమి వేడుకలను ఆయన ఆత్మీయంగా నిర్వహించారు.

## దేశ ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



**ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 28:** రాఖీ పండుగ సందర్భంగా దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.ఈ సందర్భంగా సోదర సోదరీమణుల ఆప్యాయత అనురాగాల ప్రేమానుబంధాల బంధనమే ఈ రాఖీ పండుగ అని అన్నారు. తమ్ముడు అక్కకి అండగా అక్క తమ్ముడికి ఏ కష్టం కలగకుండా ఒకరికొకరు తోడుగా నీడగా ఒకరి పక్షాన మరొకరు నిలబడుతూ ఇద్దరినీ ఇరువురు కాపాడుకునే అందమైన బంధమే ఈ రక్షాబంధన్ అని అన్నారు. మా భేరి కుటుంబంలో రక్షాబంధన్ సంబరాలు ఆనందంగా ఆప్యాయతలకు ఉదాహరణగా నిలిచాయి. నిరంతరం తోబుట్టువుల పక్షాన నిలబడుతూ వాళ్లకి ఆపదలో అండగా ఉంటూ కష్టాల్లో తోడుగా ఉంటూ సంతోషాల్లో నీడగా ఉంటూ మనం కాపాడుకోవాలని అన్నారు. ఈ బంధం ఈ ఒక్కరోజుది కాదు కలకాలం ఉండేదని అన్నారు.ఈ రక్షాబంధన్ పండుగ సంబరాల కార్యక్రమంలో

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136